జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :221 పేజీలు 8 వెల : 5 గురువారం 21 మే 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV
కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489



ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతుల
## ఆందోళన



ప్రభుత్వ రాయితీ పొందిన
## ఆస్పత్రులకు హెచ్చరిక

పేలకు ఉచిత వైద్యం అందించాల్సిందే అన్న సుప్రీం

ఢిల్లీలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇచా రోగులకు ఉచిత చికిత్స అమలు విషయంలో కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ 51 ఆస్పత్రుల్లో కేవలం నాలుగు ఆస్పత్రులే నిబంధనలు పాటిస్తున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది.



## భానుడి భగభగ

తెలుగు రాష్ట్రాల్లో భానుడి ప్రతాపం..
పిడుగురాళ్లలో 47.6, నిర్మల్‌లో 46.5 డిగ్రీలు



# గంగమాంబకు ప్రత్యేక పూజలు
## చేసిన సీఎం చంద్రబాబు దంపతులు

కుప్పం: చిత్తూరు జిల్లా కుప్పం శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో ముఖ్యమంత్రి చంద్రబాబు (జష్ట్రుఝఅసతీఝఎఝఎబ) కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా ఉండవల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా తుమ్మిసి హెలిప్యాడ్‌కు వచ్చిన సీఎం.. కడపల్లెలోని ఆయన స్వగృహానికి చేరుకున్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయానికి చేరుకున్న సీఎంకు.. అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జాతర సందర్భంగా అమ్మవారికి కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలను సమర్పించి.. ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## రోడ్డు పక్కన తాటిముంజలు తిన్న చంద్రబాబు దంపతులు

**కార్మికుడితో ముచ్చటించి యోగక్షేమాలు ఆరా**




చిత్తూరు:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి పాతరోజులను గుర్తు తెచ్చుకున్నారు. బుధవారం సీఎం దంపతులు కుప్పంకు బయలుదేరారు. ఈ క్రమంలో రహదారి పక్కన తాటి ముంజలు అమ్ముతున్న ద కార్మికుడి వద్ద సీఎం దంపతుల వాహనం ఆగింది. వారు స్వయంగా వాహనం దిగి, ఆ కార్మికుడి వద్ద తాటి ముంజలను కొనుగోలు చేయడమే కాకుండా, ఆయనతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ విషయాన్ని సీఎం తన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'కల్తీ లేదు... కార్బైడ్ లేదు.. పురుగు మందుల గోల లేదు.. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిన్ననాటి రోజులు జ్ఞాపకానికి వచ్చాయన్నారు. తాటి ముంజలు అమ్మే వ్యక్తి కుటుంబ పరిస్థితులు, వ్యాపారం, యోగక్షేమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దకు వచ్చి సాదాసీదాగా మాట్లాడటంతో ఆ కార్మికుడు ఆనందంలో మునిగిపోయాడు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజల కష్టం, వారి జీవన విధానం, సహజసిద్ధమైన ఆహారాల ప్రాధాన్యం గురించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం దంపతులు చూపిన ఈ నిరాడంబరత, అప్యాయతలను అక్కడున్న స్థానికులు ఎంతో ప్రశంసించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## మత్స్యకారులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం: డిప్యూటీ సీఎం పవన్

అమరావతి: ఆర్థిక ఇబ్బందులున్నా మత్స్యకారులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం రెండో ఏడాది కూడా వేట నిషేధ సమయంలో ఇచ్చే ఆర్థిక భృతిని విడుదల చేసిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (ఝఝఅ ఝశ్రీఝఅ)అన్నారు. మత్స్యకారుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనంగా అభివర్ణించారు. గత ప్రభుత్వం రూ.10 వేలు మాత్రమే ఇవ్వగా, కూటమి ప్రభుత్వం రెట్టింపు చేసి రూ.20వేలు ఇస్తోందన్నారు. ఈ పథకం కోసం ప్రభుత్వం మొత్తం రూ.262 కోట్లు వ్యయం చేస్తోందని... 1.30 లక్షల మంది మత్స్యకారులకు లబ్ధి జరుగుతోందని తెలిపారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో 6,897 మంది లబ్ధిదారులకు రూ.13.79 కోట్లు అందిస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారుల వలసలను తగ్గించి, తీరప్రాంతాల్లో వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కాకినాడ జిల్లాలోని 119 కిలోమీటర్ల కోస్తా తీరం పరిధిలో ఉన్న 23 ల్యాండింగ్ సెంటర్లు, 51 మత్స్యకార గ్రామాల ప్రజలకు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు ఆసరాగా నిలుస్తున్నాయని తెలిపారు.

## వైఎస్సార్ పేరు చెప్పి
### ప్యాలెస్‌లు కట్టారు: వైఎస్ షర్మిల



ప్రసంగిస్తున్న పీసీసీ అధ్యక్షురాలు షర్మిల. వేదికపై రఘువీరారెడ్డి, పల్లంరాజు తదితరులు

విజయవాడ :వైఎస్సార్ పేరు చెప్పి ప్యాలెస్‌లు కట్టుకొని రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని వైకాపా నేతలపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. ఇంట్లో కూర్చొని బటన్ నొక్కి, పాదయాత్ర చేసినంత మాత్రాన ఆయన వారసులు కారని దుయ్యబట్టారు. విజయవాడలో మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కొంతమంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'వైఎస్సార్ ఆశయాలు, సిద్ధాంతాలను పాటించే వారే ఆయనకు నిజమైన వారసులు. కాంగ్రెస్‌ను బలపరచడం అంటే వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టడమే. ఆయన సులువుగా సీఎం కాలేదు. అయ్యాక కూడా ఎంతో కష్టపడ్డారు. ఈ మధ్య నాయకులు ఒకసారి సీఎం అయితే ప్రజలకు అందుబాటులో ఉండరు. సొంత పార్టీ నాయకులకూ కనపడరు. సీఎం అంటే ఎలా ఉండాలో వైఎస్సార్ చూపించారు. రాహుల్‌ని ప్రధాని చేయాలని వైఎస్సార్ కోరుకున్నారు. ఆయన కల నిజం చేయడానికే నేను కాంగ్రెస్‌లో ఉన్నా. వైఎస్సార్ బతికి ఉంటే రాష్ట్ర విభజన జరిగేది కాదు. తెలంగాణ ఉద్యమంలో ఎక్కువ మంది చనిపోకూడదనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ విభజించింది' అని షర్మిల అన్నారు. సమావేశంలో కేంద్ర మాజీ మంత్రులు పల్లంరాజు, జేడీ శీలం, ఏఐసీసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, పీసీసీ మాజీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, మస్తాన్‌వలీ తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగంలో భారీ పెట్టుబడులు

ఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం కోరారు. సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్‌ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

# జిల్లాలకు కూడా ఐటి విస్తరణ

హైదరాబాద్: ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిజామాబాద్,కరీంనగర్,వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై కూడా సీఎం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో నెట్-జీరో విధానాలు అమలు చేయాలని, ప్రపంచ స్థాయి ఏఐ సదుపాయాలతో 'ఏఐ సిటీ'ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఐటీ , డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీడ్ పెంచారు. ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ లో జరిగిన పరిశ్రమలు, ఐటీ శాఖల రివ్యూ మీటింగ్‌లో రాష్ట్రంలో డిజిటల్ నెట్‌వర్క్, ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించడంపై సీఎం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఏకంగా 1500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఒక సరికొత్త 'డేటా సిటీ'ని ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటన చేశారు. ఈ ప్రతిష్టాత్మక డేటా సిటీ నిర్వహణకు భారీగా నీటి అవసరాలు ఉంటాయని, అందుకోసం ప్యూర్ వాటర్ కాకుండా ఎస్ టీ పీ ల ద్వారా రీసైకిల్ చేసిన నీటిని వినియోగించేలా ఎ÷-లాన్ చేయాలని అధికారులకు సీఎం సూచనలు ఇచ్చారు. అలాగే గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్, పెద్ద పెద్ద డేటా సెంటర్ల ఏర్పాటు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా ద్వితీయ శ్రేణి నగరాలలో కూడా ఈ జీసీసీల ఏర్పాటుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టేలా సరికొత్త ఐటీ అండ్ ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాబోయే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ పనులను తక్షణమే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్ అయిన టీ-ఫైబర్ పై సీఎం రేవంత్ రెడ్డి డెడ్‌లైన్ విధించారు. రాబోయే మూడు నెలల్లోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరిగా నెట్‌వర్క్‌కు కనెక్ట్ కావాల్సిందేనని స్పష్టం



చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్ ను కూడా మన ఫ్యూచర్ సిటీకే వచ్చేలా చూడాలని, అవసరమైతే దీని కోసం తాను స్వయంగా ప్రధాని మోడీని కలిసి రిక్వెస్ట్ చేస్తానని సీఎం అధికారులతో పేర్కొన్నారు. అలాగే హెల్త్ సిటీ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ సిటీ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వ సహకారం

కోసం చర్చలు జరపాలని సీఎం సూచించారు. కంపెనీలు భూమిపూజలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే దిశగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కంపెనీలు ఎంఓయూలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు అందించే విధానాన్ని తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఇతర రాష్టాల్లో అమలవుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వచ్చే మూడు నెలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు. టీ-ఫైబర్ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.54 కోట్లు విడుదలైనట్లు అధికారులు వెల్లడించారు.

# భానుడి భగభగ

ఇంటర్నెట్‌డెస్క్: తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. తెలంగాణలో 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా ఏపీలోని పిడుగురాళ్లలో 47.6, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఏపీలోని కంకిపాడు (కృష్ణా), నందనమారెళ్ల (మార్కాపురం)లో 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. తెలంగాణలోని హనుమకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.



## ఆసిఫాబాద్ గడ్డపై 'ఇందిరమ్మ పండుగ'

కొమరం భీమ్ ఆసిఫాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న పేదల సొంతింటి కలలను నిజం చేసే ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' రెండో విడత కార్యక్రమానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వేదిక కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె. హరిత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులతో కలిసి మంత్రి సభాస్థలి, రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్, కాగజ్‌నగర్ మండలం దాదానగర్, సిర్పూర్ పేపర్ మిల్ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి సందర్శించనున్న ప్రాంతాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీకగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష 20 వేల ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయనీ, జూన్ నాటికి 2 లక్షల 35 వేల ఇండ్లు పూర్తవుతాయని వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణం ఆర్భాటాలకు మాత్రమే పరిమితమైందని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 4 లక్షల ఇండ్ల నిర్మాణానికి రూ.22,700 కోట్లతో శ్రీకారం చుట్టిందన్నారు. ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా దశలవారీగా రూ.5 లక్షలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.

మొదటి, రెండో విడతలకే పరిమితం కాకుండా అర్హత గల ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే వరకు ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆదివాసీ జిల్లా కొమరం భీమ్ ఆసిఫాబాద్‌లోని కొఠారి గ్రామంలో గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం ద్వారా ఆదివాసీల సొంతింటి కష్టాలను తొలగిస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా మహిళను కుటుంబానికి ఆధారస్తంభంగా గుర్తిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2026-28 సంవత్సరాలకు గాను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రాయితీ పొందిన ఆస్పత్రులకు హెచ్చరిక

**పేలకు ఉచిత వైద్యం అందించాల్సిందే అన్న సుప్రీం**

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ భూములను రాయితీ ధరలకు పొందిన ప్రైవేట్ ఆస్పత్రులు ఆర్థికంగా బలహీన వర్గాలకు తప్పనిసరిగా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వానికి ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇచా రోగులకు ఉచిత చికిత్స అమలు విషయంలో కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ 51 ఆస్పత్రుల్లో కేవలం నాలుగు ఆస్పత్రులే నిబంధనలు పాటిస్తున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రైవేట్ ఆస్పత్రులు తమ ఇన్‌పేషెంట్ విభాగంలో 10 శాతం, అవుట్‌పేషెంట్ విభాగంలో (క్షఖఆ) 25 శాతం వరకు ఉచిత చికిత్స అందించడం తప్పనిసరని మరోసారి స్పష్టం చేసింది. 2018లో ఇచ్చిన తీర్పును సమర్థవంతంగా అమలు చేయడానికి స్పష్టమైన ꠰ూక్షఖ రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. న్యాయస్థానం తీర్పును ఉల్లంఘించినట్లు తేలిన 51 ఆస్పత్రుల్లో మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వేంకటేశ్వర, మూల్ చంద్ హాస్పిటల్స్ ఉన్నాయి. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలిన ఆస్పత్రులపై గతంలో ధిక్కరణ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడైంది. ఈ అంశంపై ఢిల్లీ ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మే 23వ తేదీన ఢిల్లీ సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. 'యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ మూల్‌చంద్ ఖైరతీ రామ్ ట్రస్ట్' కేసులో జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

## గ్రామ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణకు వాటర్ ట్యాంక్ శుభ్రత కార్యక్రమం

**హోలగుంద ఉదయం న్యూస్**



మండలం పరిధిలో బుధవారం సులువాయి గ్రామంలోని ప్రజలకు స్వచ్ఛమైన మరియు సురక్షితమైన తాగనీరు అందించాలని ఉద్దేశంతో మన గ్రామంలోని వాటర్ ట్యాంక్ ను పంచాయతీ సెక్రెటరీ రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించడం జరిగింది

గ్రామ ప్రజలు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ట్యాంక్ లోని మలినాలు చెత్తను పూర్తిగా తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు

అదేవిధంగా ట్యాంకు శానిటైజేషన్ నిర్వహించి నీటి నాణ్యత మరుగుపడేలా చర్యలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది వాటర్ సప్లై సిబ్బంది పాల్గొని పనులను విజయవంతంగా పూర్తిగా చేశారుగ్రామంలోని తాగునీటి సమస్యను తల ఎత్తకుండా ముందస్తు చర్యలుగా ఇలాంటి పరిశుభ్రత కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తామని పంచాయతీ అధికారులు తెలిపారు గ్రామ ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పంచాయతీకి సహకరించాలని కోరారు

## బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షురాలిగా శ్రీవిద్య

**ఉదయం న్యూస్ వనపర్తి**



పొలిటికల్ జెఏసి మహిళా విభాగం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షురాలుగా శ్రీవిద్య నియామకం అయ్యారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సావిత్రిబాయి పూలే భవన్లో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ హాజరై ఆమెకు కండువా కప్పి నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ శ్రీవిద్య గౌడ్ ఉన్నత విద్యావంతురాలని, సేవాభావం కలిగి, సమాజం పట్ల అవగాహన ఉన్న వ్యక్తి అని, పలు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారన్నారు.మహిళలను చైతన్యం చేసి, రాజ్యాధికారమే లక్ష్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.శ్రీవిద్య గౌడ్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఇంత పెద్ద బాధ్యత ఇచ్చినందుకు స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారికి, జిల్లా అధ్యక్షులు అరవిందా చారి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ఎంతో బాధ్యతగా మహిళల రిజర్వేషన్ పట్ల, మహిళల సాధికారత, సమానత్వం వంటి అంశాలపై పోరాటాలు చేసి బీసీలందర్నీ చైతన్యపరిచి ఏకతాటిపైకి తీసుకువచ్చి నాగర్ కర్నూల్ తాలూకా ఎమ్మెల్యేగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ మహిళను గెలిపించుకునే విధంగా కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమం అనంతరం శ్రీవిద్య గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో ధర్మేంద్ర సాగర్, యశ్వంత్ గౌడ్, రాజు, ప్రవీణ్, నాగ శేషు, శ్రీధర్, సురేష్, రమేష్, గోపాలకృష్ణ,బీవమ్మ, సంధ్య,శిరీష, గాయత్రి, అనూష, స్వాతి,పుష్ప తదితరులు పాల్గొన్నారు.



## నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ

హైదరాబాద్: ఫ్యూచర్ సిటీల పరిశ్రమల ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులుకు సంబంధించి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్‌సీహెచ్‌ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్, పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ డిజైన్స్ ఉండాలని సీఎం తెలిపారు. మౌలిక వసతుల కల్పన అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని.. ఇందులో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలని.. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేసిన తర్వాతే భూ కేటాయింపులు చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని సీఎం అన్నారు.ఫ్యూచర్ సిటీలో ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్ట్‌లకు 500 ఎకరాలు కేటాయించాలని సీఎం తెలిపారు. కేంద్రం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రధాని మోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. జూన్‌లో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చూడాలన్నారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమలు నిర్మాణం మొదలు పెట్టేలా నిబంధన విధించాలని తెలిపారు. ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ఆకర్షణీయమైన లోగో, వెబ్ సైట్ రూపొందించాలని వెల్లడించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రూప్ 1 స్థాయి అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేయాలన్నారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. 1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలని.. డేటా సిటీ నీటి అవసరాల కోసం ఎస్‌టీపీలను వినియోగించాలని సూచనలు చేశారు. జీసీసీలు, డేటా సెంటర్లు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించాలని ఆదేశించారు.ద్వితీయ శ్రేణి నగరాలల్లో జీసీసీ ఏర్పాటు పైనా దృష్టి పెట్టేలా పాలసీ రూపకల్పన చేయాలన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు.. టీ÷ఫైబర్‌కు కనెక్ట్ కావాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ శశాంక, పరిశ్రమల శాఖ

కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి,

## తిరుపతి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 'ఉత్తేజిత' బ్యూరో ఇంచార్జ్ ధనుష్ నాయుడికి అక్రిడేషన్ కార్డు అందజేత...

**తిరుపతి, మే 20: ఉత్తేజిత దినపత్రిక**



తిరుపతి జిల్లా బ్యూరో ఇంచార్జ్ లగుపూడి ధనుష్ నాయుడు బుధవారం గౌరవ తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఐఏఎస్ చేతుల మీదుగా తన అధికారిక జర్నలిస్ట్ అక్రిడేషన్ కార్డును అందుకున్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా ఈ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా పాత్రను కలెక్టర్ ప్రస్తావించారు. అక్రిడేషన్ కార్డు అందుకున్న ధనుష్ నాయుడికి పలువురు జర్నలిస్ట్ మిత్రులు, ఉత్తేజిత దినపత్రిక యాజమాన్యం మరియు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతుల ఆందోళన సకాలంలో కొనుగోళ్ల లేక రోజుకోచోట ధర్నాలు

ఆదిలాబాద్: గతకొన్నిరోజులులగా జొన్న రైతులు ఆందోళన చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తాజాగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో జొన్న పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా జొన్న కొనుగోలు చేసి వారం గడిచినా కూడా లోడింగ్ చేయకపోవడంతో వర్షానికి మొక్కజొన్న సంచులు తడిసిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. జొన్న పంట ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి



పత్రం అందజేశారు. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో జొన్న రైతులను వరుస కష్టాలు వెంటాడుతూనే ఉ న్నాయి. యాసంగిలో పండిన జొన్నల కొ నుగోళ్లను ప్రభుత్వం ఆలస్యంగా చేపట్టింది. దీంతో పక్షం రోజులుగా అమ్మకునేందుకు అవకాశం లేకుండా పోయింది. పొ లాల్లోనే జొన్నలను నిల్వచేసి రాత్రి, పగ లు కాపల ఉంటున్నారు. అదిలాబాద్ మార్కెట్ యార్డులో కొనుగోళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించిన ఐదు రోజులవరకు కొనుగోళ్లు చేపట్టలేదు. దీంతో వర్షానికి పంట తడిసింది. ఆదిలాబాద్ జిల్లాలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు న మోదవుతుండగా ఎండలు మండిపోతున్నాయి. షెడ్యూల్ ప్రకారం పంటను సేకరిస్తామని ప్రకటించిన అధికారులు కొనుగోళ్లను తరచూ వాయిదా వేస్తున్నారు. వా యిదా అనంతరం ఈ నెల 14న కొనుగోళ్లను ప్రారంభించిన పీఏసీఎస్ సిబ్బంది ఐదు రోజులపాటు కొనుగోలు చేసి తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మార్కెట్ యార్డులో పంట నిల్వలు పేరుకపోవడంతో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తిరిగి కొనుగోళ్లను ఎప్పుడు ప్రారంభిస్తామని విషయం చెప్పకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో రైతుల వద్ద సేకరించిన జొన్న పంటను గోదాముల్లోకి తరలించడంలో జాప్యం జరుగుతున్నది. జొన్నల కొనుగోళ్లపై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అమ్మకాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లో వేల క్వింటాళ్ల జొన్నలను కాంటా వేసి సంచుల్లో నింపిన లారీలు, హమాలీల కొరత కారణంగా గోదాముల్లోకి తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నది. రైతుల పంటను కాంటా చేసిన పీఏసీఎస్ సిబ్బంది వారికి కొనుగోళ్ల పత్రాలు ఇవ్వడం లేదు. సంచుల్లో నింపిన జొన్నలు లారీల్లో లోడ్ చేసిన తర్వాత వివరాల పత్రాలు ఇస్తామని అప్పటి వరకు ఉండాలని సూచిస్తున్నారు. దీంతో రైతులు వారం రోజులుగా మార్కెట్ యార్డులోని సంచుల వద్ద రాత్రి, పగలు కాపలా ఉంటున్నారు. రోజుకు ఎనిమిది లారీలు వస్తున్నాయని ఐదు వేల సంచులు మాత్రమే రవాణా చేస్తున్నారని రైతులు తెలిపారు. రెండు రోజులుగా మబ్బులతో కూడిన వాతావరణం ఉండడంతో ఎప్పుడు వర్షం పడుతుందో, పంట తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ధాన్యం నిల్వలకు అదనపు స్థలాలు అధికారులను ఆదేశించిన కలెక్టర్

నిర్మల్: నిర్మల్ జిల్లాలో ధాన్యం నిల్వ చేసేందుకు మరిన్ని స్థలాలు సమకూర్చుకోవాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. నిర్మల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వెంటవెంటనే గోదాములకు తరలించాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యగా అదనంగా ధాన్యం నిల్వ చేయడానికి అవకాశం ఉన్న ప్రదేశాలు సమకూర్చుకోవాలన్నారు. నిరంతరాయంగా తరలింపునకు అనుగుణంగా తగినన్ని లారీలు, హమాలీలు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.వెంకటేశ్వర్లు, కిశోర్‌కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, డీఎం మార్క్‌ఫెడ్ మహేశ్, డీఆర్డీవో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి, డీపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇకపోతే నిర్మల్ జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలను పూర్తిగా నిర్మూలించాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లా శ్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కేవలం మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు పారదర్శకంగా జరగాలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ పక్రియను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. . అందుబాటులో లేని రైతుల వివరాలను వివిధ మార్గాల్లో అన్వేషించాలని సూచించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం



# సురవరం. ప్రతాప్ రెడ్డి జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకం. -సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి

**ఉదయం న్యూస్ వనపర్తి**



సామాజిక రుగ్మతలకు ఎదురొడ్డి నిలిచిన మహానుభావులు సురవరం.ప్రతాప్ రెడ్డి.
తెలంగాణ వైతాళికుడు,బహుముఖ ప్రజ్ఞా శాలి సురవరం.సురవరం 130వ జయంతిని ఘనంగా నిర్వహిస్తాం. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు. వనపర్తి మొట్టమొదటి ఎం.ఎల్.ఏ సురవరం.ప్రతాప్ రెడ్డి గారి 130వ జయంతినీ ఘనంగా నిర్వహిస్తామని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గౌరవ నిరంజన్ రెడ్డి గారు సాహితీవేత్తలతో కలసి వారి స్వగృహంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి, మేధావి,సాహితీవేత్త,న్యాయవాది సురవరం.ప్రతాప్ రెడ్డి గారి జీవిత చరిత్రను ఆవిష్కరించడం ద్వారా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. తన రచనలతో కేంద్ర సాహితీ అవార్డు పొందిన మహానీయుడు సురవరం అని సామాజిక రుగ్మతలకు ఎదురొడ్డి నిలిచిన మహానుభావులు అదేవిధంగా దళిత దండోరా స్థాపించి అణగారిని వర్గాలకు అండగా నిలిచిన అపరమేధావి సురవరం.ప్రతాప్ రెడ్డి అని నిరంజన్ రెడ్డి కొనియాడారు.

గోల్కొండ పత్రిక స్థాపించి జర్నలిస్టులకు ఆదర్శప్రాయునిగా నిలిచిన సురవరం 130వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. సురవరం.ప్రతాప్ రెడ్డి గారి పేరు స్థిరస్థాయిగా ఉండాలని వారి పేరిట గ్రంథాలయం,సురవరం పార్కులో వారి కాంస్య విగ్రహం ఏర్పాటు చేశామని నిరంజన్ రెడ్డి అన్నారు. ఇట్టి సురవరం జయంతి ఉత్సవాలలో ముఖ్యతిథులుగా వారి జీవితంపై పరిశోధన చేసిన గన్నమరాజు.గిరిజా మనోహర్ బాబు మరియు సాగునీటి రంగంలో పరిశోధన చేసి,సాగునీటి రంగంలో పనిచేసి సాగునీటి రంగ నిపుణులుగా పనిచేసిన శ్రీధర్ రావు దేశ్ పాండే సాగునీటి రంగంతో పాటు తెలంగాణ అస్తిత్వవాదంతో పాటు రాజకీయ సామాజిక అంశాలు విశ్లేషణ చేస్తున్న సహచర ఉద్యమకారుడు వి.ప్రకాష్ గారు పాల్గొంటారని కాబట్టి సాహితీవేత్తలు,విద్యావేత్తలు,సమాజం పట్ల పట్టింపు ఉన్న విజ్ఞులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలి అని నిరంజన్ రెడ్డి గారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా మాజీ అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,సాహితీ కళా వేదిక అధ్యక్షులు పలుస.శంకర్ గౌడ్ సాహితీవేత్తలు వీరయ్య,బలరామ్,బైరోజు.చంద్రశేఖర్,కిరణ్,తిరుమలేశ్,జోహెబ్ హుస్సేన్,కుమార్,తోట.శ్రీను ఉన్నారు. నందిమల్ల.అశోక్జిల్లా మీడియా కన్వీనర్

## పిడుగురాళ్ల మెడికల్ కాలేజీలో ఓపీ సేవలు ప్రారంభం

### ఎంపికైన స్టాఫ్ కు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 20 :**



పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మెడికల్ కాలేజీలో బుధవారం నుంచి (ఓ పి డి) సేవలు ప్రారంభమయ్యాయి. పిడుగురాళ్ల మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో నిర్మించిన (బ్రాహ్మణపల్లి) ప్రభుత్వ వైద్య కళాశాలలో బుధవారం నుంచి అవుట్ పేషెంట్ ఓ పి డి సేవలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓ పి డి సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీకి ఎంపికైన స్టాఫ్ కు నియామక పత్రాలు ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అదేవిధంగా డివిజన్ స్థాయి పలు శాఖల అధికారులు సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీలో జనరల్ మెడిసిన్, సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, ఈఎన్టీ వంటి పలు విభాగాల్లో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ సేవలను ప్రారంభించడానికి 65 మంది ప్రొఫెసర్లు, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు విధుల్లో చేరినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఈ సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తో పాటు పిడుగురాళ్ల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు, పిడుగురాళ్ల మరియు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏమి లిటీ.. ఈ అనుభూతి ఆంధ్రా లోను టీ సాగుకు అనుకూలం

## (-- మే 21 ఇంటర్నేషనల్ టీ డే సందర్భంగా ప్రత్యేకం)



టీ తాగితే ఆ అనుభూతే వేరబ్బా.. టీ తాగితే మనిషికి ఉత్సాహం.. మనసుకు ఉల్లాసం కలుగుతుంది. అందుకే ప్రపంచంలో టీ ప్రియులు అధికంగా ఉన్నారు. మంచినీళ్ల తర్వాత ఎక్కువగా తాగేది టీ అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రపంచంలో ఒక్కరోజు 370 కోట్ల టీ కప్పులు ఖాళీ అవుతున్నాయని అంచనా. ఇండియాలో రోజుకు 120 కోట్ల కప్పుల టీ ఆస్వాదిస్తున్నట్టు కొన్ని సర్వేలలో తేలింది.
టీ కి చాలా ఏళ్ల నాటి చరిత్ర ఉంది. చైనాలో ప్రారంభమై భారతదేశంలో విస్తరించింది. ఇది ఒక సంస్కృతి, స్నేహం, ఆరోగ్యానికి ప్రతీక. లక్షలాది మందికి ఉపాధి ఇస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21న ప్రపంచవ్యాప్తంగా టీ ప్రేమికులు ఆనందంగా జరుపుకునే రోజు ఇంటర్నేషనల్ టీ డే. చాయ్ అంటే చాలా మందికి ఇష్టం. ఉదయం లేచిన వెంటనే..సాయంత్రం రిలాక్స్ అవ్వాలంటే టీ తప్పనిసరిగా ఉండాలి. ఈ ప్రత్యేక రోజున టీ కి ఉన్న ప్రాముఖ్యతను ఒక్కసారి గుర్తు చేసుకుందాం.

**టీ చరిత్ర**

టీ కి చాలా ఏళ్ల నాటి చరిత్ర ఉంది. సుమారు క్రీస్తుపూర్వం 3000 సంవత్సరాల ముందు ఆసియాలో టీ మొదలైంది. మొదట్లో ఇది ఒక ఔషధంగా వాడేవారు. ఆ కాలంలో టీ అంటే ఇప్పటిలా కాకుండా మసాలాలు కలిపిన రుచి ఉండేది.
తర్వాత చైనా చక్రవర్తి షేన్ సంగ్ టీ ఆకులు ఉపయోగించడంతో ప్రారంభమైంది. అడవిలో తాగునీరు మరగబెడుతుండగా దగ్గరలో ఉన్న చెట్ల నుండి టీ ఆకులు ఆ నీటిలో పడగా మరిగిన ఆ నీరు రుచిగా ఉండటంతో పాటు ఉత్సాహాన్ని కలిగించటంతో అక్కడి నుంచి టీ ప్రపంచానికి పరిచయం అయింది. మొదట్లో ఔషధంగా వాడిన ఈ టీ కాలక్రమంలో అలవాటుగా మారింది. భారతదేశంలో బ్రిటిష్ పాలన కాలంలో టీ సాగు ప్రారంభమైంది. ఆ తర్వాత భారతదేశం.. ప్రపంచంలో పెద్ద టీ ఉత్పత్తి దేశాల్లో ఒకటిగా మారింది. స్వాతంత్ర్యం తర్వాత కేఫేలు పెరగడంతో టీ తాగే అలవాటు ఇంకా ఎక్కువైంది.

**టీ ఒక సంస్కృతి, సంప్రదాయం, అనుబంధాలకు ప్రతీక. ప్రపంచంలోని ఎన్నో దేశాల్లో టీతో ప్రత్యేకమైన ఆచారాలు ఉన్నాయి. జపాన్‌లో టీ కార్యక్రమాలు చాలా ముఖ్యమైనవి. ఇంగ్లాండ్‌లో టీ పార్టీలకు ప్రత్యేక స్థానం ఉంది. ఇంగ్లాండ్ చార్లెస్ రాజ్ టీ ని ఎంతో ఇష్టపడే వారట.**

టీ ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుంది. ఇది శరీరాన్ని ఉల్లాసంగా ఉంచుతుంది. అలసట తగ్గిస్తుంది. అలాగే మనుషులను కలుపుతుంది. కుటుంబం, స్నేహితులు కలిసి కూర్చొని టీ తాగడం ఒక మంచి అనుభూతి ఇస్తుంది. మసాలా టీ, ప్రీమియం టి,అల్లం టీ,ఇరానీ టీ,పుదీనా టీ, గ్రీన్ టీ, ఇలా పరివిధాలుగా దీనిని ఆస్వాదిస్తారు. కమ్మని తేనీరు

**ఎంతోమంది ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది. లక్షలాది మంది రైతులు, కార్మికులు టీపై ఆధారపడి జీవిస్తున్నారు. టీ వ్యాపారం దేశాల మధ్య వాణిజ్యాన్ని కూడా పెంచుతుంది.మన రోజువారీ జీవితంలో భాగమైన ఈ చిన్న కప్పు టీ ఎంత గొప్పదో తెలియజేసేందుకు మే 21న వరల్డ్ టీ డే ను జరుపుకుంటారు. భారతదేశంలో టీ సాగు కు ప్రాముఖ్యత**

భారతదేశంలో అస్సాం, డార్జిలింగ్, నీలగిరి ప్రాంతాల్లో ఎక్కువగా తేయాకు పంటను వేస్తారు. దేశంలో 50 శాతానికి పైగా టీ పంట ఒక్క అస్సాం రాష్ట్రంలోనే దిగుబడి అవుతుంది. అస్సాంలో ఎక్కువగా దిగుబడి కాగా డార్జిలింగ్ లో అంతకంటే తక్కువగా దిగుబడి వస్తుంది. దక్షిణ భారతదేశంలోని తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో 17% టీ దిగుబడి కాగా కాంగ్రా, హిమాచల్ ప్రదేశ్ వంటి ప్రాంతాల్లో కేవలం ఒక్క శాతం మాత్రమే టీ పంట దిగుబడి అవుతుంది. సముద్ర నీటిమట్టానికి 1000 నుండి 2000 అడుగుల ఎత్తులో ఉన్న కొండవాలు ప్రాంతాల్లో ఆమ్ల నేలలు టీ పంటకు అనుకూలం. 25 నుండి 30 డిగ్రీల సెంటిగ్రేడ్ల మధ్య ఉష్ణోగ్రత ఉండాలి. అస్సాం బ్రహ్మపుత్ర వ్యాలీలో ఎక్కువగా టీ పంట పండుతుంది. అస్సాంలో అధికంగా 651.8 మిలియన్ కేజీల టీ ఉత్పత్తి రాగా, రెండో స్థానంలో పశ్చిమబెంగాల్లో 0.4% తో 5.30 మిలియన్ కేజీల ఉత్పత్తి జరిగింది. ఇది తక్కువ పరిమాణమే అయినప్పటికీ ప్రీమియం క్వాలిటీ గల ఉత్పత్తి కావడంతో మార్కెట్లో మంచి గిరాకీ ఉంది. పశ్చిమబెంగాల్ డార్జిలింగ్ లో టీ పంట పండుతుంది, దక్షిణ భారతదేశంలోని తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో 23.8 మిలియన్ కేజీల ఉత్పత్తి వచ్చింది. 2025 లో ప్రభుత్వ లెక్కల ప్రకారం టీ దిగుబడి 1,368,980 టన్నులు. సరిగ్గా వర్షాలు పడకపోవడం, పురుగుల మందుల ప్రభావం తో కొంత పంట నష్టం జరిగినా గత ఏడాది కంటే తేయాకు సాగు లో ఐదు శాతం పెరుగుదల నమోదయింది. టీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అంచనా ప్రకారం 2024తో పోలిస్తే 2025లో మూడు శాతం అదనంగా టీ పంట దిగుబడి వచ్చింది. సహజంగా హెక్టార్ కు 1600 నుండి 3వేల కేజీల వరకు దిగుబడి వస్తుంది. దేశంలో 20 మిలియన్ కేజీల టీ ఎగుమతి ఇరాన్, ఇరాక్, చైనా లకు అవుతుంది. స్వతంత్రానంతరం 1947 లోనే భారతదేశంలో టీ బోర్డు ఏర్పాటు కాబడింది. టీ పంటకు ఆంధ్రప్రదేశ్ లోను అవకాశాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా టీ సాగు కు అవకాశాలు ఉన్నాయి. అరకు కాఫీకి ప్రపంచ గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే. కాఫీ తరహాలోనే టీ సాగుకు కూడా ప్రోత్సాహం,సహకారం అందిస్తే ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. కాఫీ సాగు జరిగిన చోట టీ పంటకు కూడా సానుకూల పరిస్థితులు ఉంటాయని చెబుతున్నారు. తూర్పు కనుమలు, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, అరకు, చింతపల్లి, అనంతగిరి, గూడెం కొత్త వీధి వంటి ప్రాంతాల్లో ఐదు దశాబ్దాలుగా కాఫీ సాగు కొనసాగిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో టీ పంట వేయటానికి కూడా అవకాశం ఉంది. పార్వతీపురం మన్యం జిల్లాలో కూడా కొంత కొండ ప్రాంతం టీ పంటకు అనుకూలమని చెబుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో తక్కువ స్థాయిలో పలుచోట్ల టీ సాగు కొనసాగిస్తున్నారు. అయితే వాణిజ్యం జరిపే స్థాయిలో టీ సాగు జరగటం లేదు. దేశంలో పలుచోట్ల టీ బోర్డుల ఏర్పాటు ను , ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారాన్ని ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ఇదే తరహాలో మన రాష్ట్రంలో కూడా టీ సాగు విస్తరించేందుకు ప్రభుత్వం ప్రోత్సాకాలను ప్రకటించాలి. టీ సాగు కోసం ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి ప్రోత్సాహక పథకాలను అమలు చేయకపోవడం గమనార్హం. మన కాఫీ కి మంచి క్రేజ్ ఉన్నప్పటికీ ఆధునిక సదుపాయాలతో కూడిన ప్రాసెసింగ్ యూనిట్లు లేవనే విమర్శ ఉంది. ఈ నేపథ్యంలో కాఫీ పాటు టీ ఆకు సాగు కోసం తగిన ప్రోత్సాహకాలను ప్రకటించడంతోపాటు పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలి. కాఫీ తాగే వారి శాతం తక్కువ, టీ తాగేసి వారి శాతం ఎక్కువ. గిరిజన ప్రాంతంలో గిరిజనులు ఎక్కువగా సేవించేది టీ. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ, ఉద్యానవన శాఖ, టీ బోర్డు సమన్వయంతో రాష్ట్రంలో ముఖ్యంగ తూర్పు కనుమల్లో టీ ఆకు సాగుకు కూడ ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది.... డా " యం.అర్.యన్.వర్మ, సీనియర్ జర్నలిస్ట్, విశాఖపట్నం.

# గల్లీ నుంచి ఢిల్లీకి.. ప్రభుత్వ పాఠశాల టెన్త్ టాపర్ల విజయయాత్ర



గుంటూరు, మే 20: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడా ఉన్నత విజయాలు సాధించగలరని నిరూపించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టెన్త్ టాపర్లకు అరుదైన అవకాశం లభించింది. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు బుధవారం ఢిల్లీ పర్యటనకు బయలుదేరారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే +ఖశ్రీశ్రీఖ మీఃఎష్ణుజఱ ప్రోత్సాహం అందించారు.ఏ.టి. అగ్రహారం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జ. వీ. ఞఖఱ ఖుఞ్ష్ర ఝతీఝ, ఎమ్మెల్యే గల్లా మాధవి పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఢిల్లీలో విద్యార్థులు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులను కలిసే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న అపోహలకు విద్యార్థులే సమాధానమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధన, మంచి మౌలిక సదుపాయాలు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివినా అత్యుత్తమ ర్యాంకులు సాధించవచ్చని ఈ విద్యార్థులు నిరూపించారని ప్రశంసించారు.విద్యాశాఖ మంత్రి చీుతీఝ ూశీఎవంష్ట్ర ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు తమ తమ్ముళ్లు, చెల్లెళ్లకు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. అలాగే పిల్లల విజయాల్లో కీలక పాత్ర పోషించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంఅమలు చేస్తున్న వంద రోజుల కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోందన్నారు. విద్యార్థుల ఢిల్లీ పర్యటనకు ఎల్‌వీఆర్ అండ్ సన్స్ అధినేత వెంకటేశ్వరరావు, శ్రీ భ్రమర ట్రస్ట్ అధినేత గల్లా రామచంద్రరావు సహకారం అందించారని తెలిపారు.అలాగే కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి ∫ావఎఝఖఅఱ జఝ్ఞుఅఞతీఝంవఎ్ఞుతీ విద్యార్థులు ఢిల్లీలో ప్రముఖులను కలిసేలా అన్ని ఏర్పాట్లు చేశారని వెల్లడించారు.భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఆకాంక్షించారు.

# తుమ్మలపెంట గ్రామంలో స్వచ్ఛపథం కార్యక్రమం... పాల్గొన్న మూలే రామేశ్వర్ రెడ్డి..

**కొలిమిగుండ్ల మే 20 ఉదయం న్యూస్**




కొలిమిగుండ్ల మండలంలోని తుమ్మలపెంట గ్రామంలో ఇవాళ టిడిపి మండల అధ్యక్షుడు మూల రామేశ్వర్ రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిశుభ్రత మన బాధ్యత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మూలె రామేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో చెత్త సేకరణ కోసం ఏర్పాటుచేసిన నూతన ట్రాక్టర్ ను మూలే రామేశ్వర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని మూలే రామేశ్వర్ రెడ్డి అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ చంద్రమౌళీశ్వర గౌడ్, గ్రామపంచాయతీ అధికారులు, గ్రామ టిడిపి నాయకులు తోట అమర్నాథ్ రెడ్డి, తోట నాగమల్లారెడ్డి, తోట పరమేశ్వర్ రెడ్డి, బాలస్వామి రెడ్డి, బాయికాటి బ్రదర్స్, లోకేపల్లె మధు ప్రసాద్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బనవాసి వీర్య కేంద్రంలో బ్రాసెల్లోసిస్ వైరస్ వ్యవహారాన్ని అత్యవసర ప్రజారోగ్య సమస్యగా ప్రభుత్వం వెంటనే కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి"

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని బనవాసి ఫారంలో గల ఘనీకృత వీర్య కేంద్రంలో బ్రాసెల్లోసిస్ వైరస్ వెలుగుచూడడం అత్యంత ప్రమాదకర ప్రజారోగ్య సమస్యగా పరిగణించాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆమె విడుదల చేసిన అధికారిక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా యంత్రాంగం సమన్వయంతో అత్యవసర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.బనవాసి వీర్య కేంద్రంలో గల 8 పశువులకు బ్రాసెల్లోసిస్ వైరస్ నిర్ధారణ కావడం అత్యంత ఆందోళనకర పరిణామమని ఆమె పేర్కొన్నారు. ఈ పశువులను తక్షణమే పూర్తిస్థాయి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి, ఇతర ప్రాంతాలకు తరలించే అవకాశాన్ని పూర్తిగా నిలిపివేయాలని ఆమె స్పష్టం చేశారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కఠినమైన బయో సెక్యూరిటీ ప్రోటోకాల్ అమలు చేయడంతో పాటు శానిటేషన్ ప్రమాణాలను అత్యున్నత స్థాయిలో పాటించాలని అధికారులను కోరారు.అదేవిధంగా, ఈ పశువులను సంరక్షించిన ఇద్దరు సిబ్బందికి కూడా బ్రాసెల్లోసిస్ వైరస్ సోకిన నేపథ్యంలో వారి ఆరోగ్య రక్షణపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె సూచించారు. వారిని తక్షణమే ప్రభుత్వ పర్యవేక్షణలో క్వారంటైన్‌లో ఉంచి, సమగ్ర వైద్య చికిత్స అందించి పూర్తిగా కోలుకునే వరకు నిరంతర వైద్య పర్యవేక్షణ కొనసాగించాలని డిమాండ్ చేశారు. కోలుకున్న అనంతరం మాత్రమే వారిని క్వారంటైన్ నుంచి విడుదల చేసి కుటుంబ సభ్యులతో సాధారణ జీవితం గడిపేలా అనుమతించాలని పేర్కొన్నారు.అలాగే వారి కుటుంబ సభ్యులకు కూడా వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి వైరస్ వ్యాప్తి పరిస్థితిని నిర్ధారించాలని, అవసరమైతే వారిని కూడా తాత్కాలిక వైద్య పర్యవేక్షణలో ఉంచాలని ఆమె సూచించారు. లేకపోతే వారి నివాస ప్రాంతాల ద్వారా వైరస్ ఇతరులకు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.



# తరగతి గదులకు అతీతంగా విద్యాభ్యాసం భవిష్యత్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులు: డా. అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని, జిల్లా కలెక్టర్ మరియు చైర్‌పర్సన్ సమగ్ర శిక్ష మార్గదర్శకత్వం ప్రత్యేక చొరవతో కరీంనగర్ జిల్లాలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నారు.
మే 15 నుండి ప్రారంభమైన ఈ 15 రోజుల సమ్మర్ క్యాంపులు ప్రభుత్వ, జెడ్పీ, కేజీబీవీ మరియు టీజీఎంఎస్ పాఠశాలల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నారు. మొత్తం 11 ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా ఈ క్యాంపులను నిర్వహిస్తున్నాయి. ఇందులో 11 కంటే ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు విద్యా ప్రగతి, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకత, శారీరక దృఢత్వం మరియు వ్యక్తిత్వ వికాసానికి అవకాశాలు కల్పిస్తున్నారు.
విద్యాశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,ఈ క్యాంపులు విద్యార్థులకు తరగతి గదులకు అతీతంగా సార్థకమైన అభ్యాస అనుభవాలను అందిస్తూ సహపాఠ్య కార్యక్రమాలపై ఆసక్తి పెంపొందించేందుకు
దోహదపడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటూ ఈ కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తుందన్నారు.

# బాల కార్మిక నిర్మూలన, అరికట్టాలి బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

**హోళగుంద ఉదయం న్యూస్**



మండలం పరిధిలో ఎం వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సులువాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామ సభ నిర్వహించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ, విద్యా హక్కు చట్టంపై గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, రామాంజనేయులు ఎం.వి. ఫౌండేషన్ మండల కో-ఆర్డినేటర్ సేవా నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి బాలుడు, బాలిక తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లాలని, బాల కార్మిక వ్యవస్థకు దూరంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ కనీసం 75 శాతం హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు. అలా హాజరు ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం అందించే పథకాల ప్రయోజనాలు అందుతాయని తెలిపారు. పిల్లలను పనులకు పంపకుండా చదువుపై దృష్టి పెట్టాలని కోరారు.
గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని చెప్పారు. గ్రామాన్ని బాల కార్మిక రహిత, బాల్య వివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.
ఎం.వి. ఫౌండేషన్ మండల కో-ఆర్డినేటర్ సేవా నాయక్ మాట్లాడుతూ, 6 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత మరియు నిర్బంధ విద్య ప్రాథమిక హక్కు అని తెలిపారు. తల్లిదండ్రులు మూఢనమ్మకాలను పక్కనపెట్టి ఆడపిల్లలను ఉన్నత విద్య చదివించాలని సూచించారు.
ఈ అవగాహన సదస్సులో గ్రామ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, ఎం.వి. ఫౌండేషన్ కోఆర్డినేటర్లు, విలేజ్ ఆర్గనైజర్స్, సులువాయి యువత, గ్రామ పెద్దలు అసనప్ప గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేస్తామని గ్రామస్తులు తీర్మానించారు.
అవగాహన సదస్ కోఆర్డినేటర్లు, విలేజ్ ఆర్గనైజర్స్, సులువాయి యువత, గ్రామ పెద్దలు పిల్లల భవిష్యత్తు కోసం తెలియజేశారు.

# సున్నిపెంట భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు

ఉదయం ప్రతినిధి శ్రీశైలం.



రూ.10 కోట్లతో సున్నిపెంటలో రోడ్లు, తాగునీటి అభివృద్ధి పనులు వేగవంతంజిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాసున్నిపెంట/నంద్యాల, మే 20:-శ్రీశైలం డ్యామ్ పరిసర ప్రాంతాల అభివృద్ధి, భూముల వినియోగం, ప్రభుత్వ ప్రణాళికలు మరియు ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. మంగళవారం సున్నిపెంటలో రూ.10 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రారంభించారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆస్తులన్నీ ప్రజలకే చెందుతాయని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్లు, పాఠశాలలు, డ్రైనేజీలు, ఆసుపత్రులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సున్నిపెంట ప్రాంతంలో మరిన్ని డ్రైనేజీలు, అంతర్గత రహదారుల అవసరం ఉన్నట్లు గుర్తించామని, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అంచనాలు సిద్ధం చేసి, త్వరలోనే పరిపాలనా మంజూరులు పొందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'జలహారతి' కార్యక్రమం సందర్భంగా శ్రీశైలం డ్యామ్ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు, స్థానిక ఎమ్మెల్యే ప్రాంత అభివృద్ధి అవసరాలు, రహదారుల పరిస్థితిని వివరించారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు.శ్రీశైలం డ్యామ్ నిర్మాణ చరిత్రను ప్రస్తావిస్తూ, 1963 జూలై 19న డ్యామ్‌కు పునాది పడిందని గుర్తు చేశారు. అప్పట్లో ఈ ప్రాంతం మొత్తం అటవీ శాఖ పరిధిలో ఉండేదని, రిజర్వ్ ఫారెస్ట్ మరియు వైల్డ్‌లైఫ్ శాంక్చురీ నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. అనంతరం డ్యామ్ నిర్మాణ అవసరాల కోసం అటవీ భూమిని డీ-రిజర్వ్ చేసి, 1964 నుంచి 1968 మధ్యకాలంలో సుమారు 1468 ఎకరాలను శ్రీశైలం డ్యామ్ నిర్మాణానికి కేటాయించారని, ప్రస్తుతం ఆ భూములు నీటి పారుదల శాఖ పరిధిలో ఉన్నాయని వివరించారు.ఇటీవల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించిన భూసర్వేలో కొండవాలు ప్రాంతాల్లో భూమి జారిపోవడంతో ప్రస్తుతం 1427 ఎకరాల 24 సెంట్ల భూమి అందుబాటులో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సర్వే ప్రకారం ఈ ప్రాంతంలో ఇళ్లు, వాణిజ్య సముదాయాలు కలిపి మొత్తం 5,824 నిర్మాణాలు ఉండగా, 22 వేలకుపైగా జనాభా నివసిస్తున్నట్లు వెల్లడించారు. డ్యామ్ నిర్మాణం మరియు కాలువల నిర్మాణానికి సుమారు 450 ఎకరాల భూమిని వినియోగించారని తెలిపారు. మిగిలిన భూమిలో ఇరిగేషన్ శాఖ ఉద్యోగుల కోసం వివిధ కేడర్లకు చెందిన సిబ్బందికి సుమారు 2,360 క్వార్టర్స్ నిర్మించారని కలెక్టర్ చెప్పారు. అదనంగా పాఠశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు, ఆసుపత్రి, పోస్టాఫీస్, బ్యాంకులు తదితర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకుభూములను కేటాయించారని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన ప్రజలు కూడా ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములయ్యారని పేర్కొన్నారు.సున్నిపెంట ప్రాంత భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలను సేకరించే ప్రక్రియను ప్రజల సౌలభ్యం దృష్ట్యా పొడిగించామని, ఇంకా సమస్యలపై దరఖాస్తులు ఇవ్వని వారికి గురు, శుక్ర, శనివారాల వరకు అదనపు అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిపత్రం, రిటన్ స్టేట్మెంట్‌ను సమగ్రంగా పరిశీలించి క్రోడీకరించి ప్రభుత్వం మరియు గౌరవ న్యాయస్థానానికి పూర్తి స్థాయి నివేదిక సమర్పించనున్నట్లు కలెక్టర్ వివరించారు. గతంలో జారీ చేసిన జీవోలు, రెగ్యులరైజేషన్ విధానాలు, ప్రభుత్వ ఉత్తర్వులను సమగ్రంగా అధ్యయనం చేసి, సున్నిపెంట వాస్తవ్యులకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు.ఉద్యోగులు లేదా రిటైర్డ్ ఉద్యోగులు అనే తేడా లేకుండా, ఎవరైనా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటివరకు 125 ఎకరాల భూమి, సుమారు 2,300 ఇళ్లను సర్వే పరిధిలోకి తీసుకున్నామని, మిగిలిన ప్రాంతాలపై కూడా పూర్తి స్థాయి హోలిస్టిక్ అధ్యయనం చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలు రిటన్ స్టేట్మెంట్ సమర్పించినందుకే వెంటనే ఖాళీ చేయించే పరిస్థితి ఉండదని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఈ ఏడాది రోడ్ల నిర్మాణానికి కేటాయించిన రూ.25 కోట్లలో దాదాపు రూ.10 కోట్లు సున్నిపెంట ప్రాంతానికే మంజూరు కావడం ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు.శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ, సున్నిపెంట గ్రామ ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు అందజేస్తున్న నోటీసులను స్వీకరించి, ప్రభుత్వం గతంలో జారీ చేసిన ఇంటి పట్టాలు, సంబంధిత పత్రాలను సమాధానంగా సమర్పించాలని ప్రజలకు సూచించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సున్నిపెంట ప్రజలకు అన్యాయం జరగనివ్వబోమని, గ్రామ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రోడ్లు, త్రాగునీటి సదుపాయాల కోసం రూ.10 కోట్లు మంజూరు చేశామని, త్వరలోనే ఇంటింటికీ కుళాయి ద్వారా ప్రతిరోజూ తాగునీరు అందించేలా చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామంలోని ఎక్కువ భాగం వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందని, మిగిలిన పనులను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. అర్హులైన వారికి పక్కా గృహాలు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ వెంకట శివ, పంచాయతీరాజ్ ఈఈ నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా యువతకు శుభవార్త...

**ఉచిత ఏఐ (టూ×) లైఫ్ స్కిల్స్ శిక్షణ.. బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్




మే 20 : సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం బీసీ స్టడీ సర్కిల్ సరికొత్త అవకాశాన్ని కల్పిస్తోంది. ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించేందుకు, భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందేందుకు వీలుగా 'ఏఐ (టూ×) లైఫ్ స్కిల్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్'ను నిర్వహించనుంది. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో నిర్వహించనున్న ఈ నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం జూన్ 1 నుంచి జూన్ 4, 2026 వరకు కొనసాగుతుందని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల. వెంకటస్వామి తెలిపారు. పదో తరగతి నుండి పీజీ, బిటెక్, నర్సింగ్, పాలిటెక్నిక్ వరకు ఏ విభాగంలో ఉత్తీర్ణులైన వారైనా ఈ శిక్షణకు అర్హులు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హత పత్రాలు మరియు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో పాటు వాటి జిరాక్స్ ప్రతులను ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు సిరిసిల్లలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో సమర్పించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 08723 223004 ఈ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు

## ధాన్యం నిల్వ చేసేందుకు గోదాంలను సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్



మే 20 : ధాన్యం నిల్వ చేసేందుకు జిల్లాలో అందుబాటులో ఉన్న గోదాంలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం సేకరణ, గోదాంల వినియోగం, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంపు, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, సన్న రకాల సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం, తదితర అంశాలపై బుధవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతుందని, చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, రైతులకు క్షేత్ర స్థాయిలో భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా సేకరణలో పురోగతి పెంచడంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న గోదాంలను వినియోగంలోకి తీసుకువచ్చి, ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను వాహనాల ద్వారా తరలించడం, దీని కోసం సరిపడా వాహనాలు సమకూర్చేలా సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. హమాలీల సంఖ్యను మరింత పెంచి ధాన్యం లోడింగ్, మిల్లులు, అపరల్ పార్కులో అన్ లోడింగ్ చేయడంలో వేగం పెంచాలని ఆదేశించారు.రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. సన్న రకం వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, వచ్చే సీజన్ లో రైతులు సన్న రకం వరి సాగు చేసేలా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన, విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. అకాల వర్షాలు పడితే ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, త్వరితగతిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ప్రత్యేక అవగాహన సదస్సు.

**సీజీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్ నిర్వహణకు ఏర్పాట్లు. విద్యుత్ బిల్లింగ్, కనెక్షన్లు, ఫిర్యాదుల పరిష్కారంపై వినియోగదారులకు అవగాహన.**

ఉదయం న్యూస్ కనిగిరి:-



కనిగిరి నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం, అవగాహన కల్పన లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు కనిగిరి డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సమస్యలపై విద్యుత్ అదాలత్ పేరుతో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమం పామూరులోని పువ్వాడ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 22 న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం (జ+=ఫ్) ఛైర్మన్, పదవీ విరమణ పొందిన జిల్లా సెషన్స్ జడ్జి హాజరుకానున్నారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న బిల్లింగ్ సమస్యలు, విద్యుత్ కనెక్షన్లు, సేవలలో జాప్యం, ఫిర్యాదుల పరిష్కారం, ఇతర వినియోగదారుల అంశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా అధికారులు పేర్కొన్నారు. అలాగే విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలు, సందేహాలు, అభ్యర్థనలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడానికి ఈ కార్యక్రమం వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. కనిగిరి డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ డిఈ ఉమాకాంత్ విజ్ఞప్తి చేశారు. వినియోగదారుల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.

## శుక్రవారం తుగ్గలి మండలానికి గనుల శాఖామంత్రి కొల్లు రవీంద్ర రాక

**పగిడిరాయి లోని బంగారు గనుల పనులను పరిశీలించనున్న మంత్రి.**

తుగ్గలి:ఉదయం న్యూస్



: శుక్రవారం రోజున తుగ్గలి మండల పరిధిలోని పగిడిరాయి గ్రామానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనుల,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వస్తున్నట్లు తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగిడిరాయి గ్రామంలో గల జియో మైసూర్ గోల్డ్ మైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క గోల్డ్ మైన్స్ పనులను ఆంధ్రప్రదేశ్ గనుల,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పరిశీలన చేస్తారని ఆయన తెలియజేశారు.శుక్రవారం రోజున ఉదయం 9:30 గంటలకు రోడ్డు మార్గం ద్వారా జొన్నగిరికు చేరుకొని అక్కడి నుండి పగిడిరాయి గ్రామంలో గల గోల్డ్ మైన్స్ మైనింగ్ పనులను పరిశీలిస్తారని తహసిల్దార్ తెలియజేశారు.అనంతరం 11:30 గంటలకు జియో మైసూర్ పరిసర ప్రాంతం నుండి రోడ్డు మార్గం ద్వారా అనంతపురంకు బయలుదేరుతారని ఆయన తెలియజేశారు. అధికార యంత్రాంగం జియో మైసూర్ సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో మంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు.

## తక్షణమే నా ఉద్యోగ భద్రతను పరిష్కరించాలని ఆర్టీసీ ఉద్యోగులు తెలిపారు

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు పట్టణంలో తక్షణమే మా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి..

13/05/2026 ఏపీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ గారికి మెమరాణం ద్వారా ఉద్యోగుల సమస్యలను తెలిపామని తక్షణమే సమస్యలను పరిష్కరించకుండా ఆశ్చర్యం చేసినందుకు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తేదీ 20.05.2026 21/05/2026 రెండు రోజులు డిమాండ్స్ డే గా ప్రకటించినందుకు మొదటి రోజు 20/05/2026 తేదీన ఆర్టీసీ ఉద్యోగుల శ్రేయస్సుకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని ఉద్యోగులకు న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మిగనూరు డిపో అధ్యక్షులు ఎస్ . ఎం. రఫీక్ అలాగే డిపో సహాయ కార్యదర్శి మదర్గా సాబ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు ఏపీఎస్ఆర్టీసీ గేటు ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రీజనల్ కమిటీ సభ్యులు ఎన్పీయం సాహెబ్ హాజరయ్యారు .



## వైయస్సార్సీపి కార్యకర్తలను వేధిస్తున్న నందవరం సబ్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలి

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి నందవరం మండలం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గారిని కలిసి నందవరం మండలంలో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ గారి వ్యవహార శైలిపై తగిన చర్యలు తీసుకోవాలి అని వివరించడం జరిగింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని నందవరం మండలంలో వైఎస్ఆర్సీపి నాయకులు, కార్యకర్తలపై ఉద్దేశపూర్వకంగా అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకొని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు.ముఖ్యంగా నందవరం మండలం కనకవీడు గ్రామంలో ఇటీవల జరిగిన ఘటనలో అసలు తప్పు టిడిపి నాయకులదే ఉన్నప్పటికీ, కావాలనే వైఎస్ఆర్సీపి నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి వివరించారు.అలాగే మండలంలోని ఏటిగడ్డ ప్రాంతాల నుంచి అక్రమ ఇసుక, మట్టి తరలింపులు యథేచ్ఛగా జరుగుతున్నప్పటికీ వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, వైఎస్ఆర్సీపి నాయకులు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ఆరోపించారమండలం లో బెల్ట్ షాపుల వ్యవహారంపై కూడా తగిన తనిఖీలు నిర్వహించకుండా అలసత్వం వహిస్తున్నారని తెలిపారు.నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపి నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న అక్రమ కేసులు, వేధింపులు, పోలీసు వ్యవస్థ దుర్వినియోగంపై సమగ్రంగా వివరించిన ఎర్రకోట రాజీవ్ రెడ్డి నందవరం సబ్ ఇన్స్పెక్టర్ వారి పై పూర్తి స్థాయి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మిగనూరు నియోజకవర్గ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గారిని కోరారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మేధావుల ఫారం కార్యదర్శి కనకవీడు లక్ష్మీకాంత్ రెడ్డి ఎమ్మిగనూరు మండల సీనియర్ నాయకులు, మండల కన్వీనర్ బి.ఆర్ బసి రెడ్డి నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షుడు చాంద్ బాషా,చంద్రబాబు, పెద్ద ఈరన్న, గిడ్డయ్య,వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు

## వింజంపల్లి,వరికోలు, రామచంద్రాపూర్ గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ పనులు పరిశీలించిన: ఎంపీడీవో కృష్ణయ్య

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం గ్రామాలలో ఎంపీడీవో కృష్ణయ్య పనులు జరుగుతున్న ప్రదేశానికి సందర్శించి,ఎండలు ఉన్నందున కూలీలందరు ఉదయము 6 గంటలకు లోపు పనికి రావాలని అన్నారు. అదేవిధంగా పనిచేసిన అందరికీ కూలి డబ్బులు వారం కాకముందే అకౌంట్స్ నందు జమ చేయడం జరుగుతుంది. కాబట్టి అందరు పెద్ద మొత్తంలో కూలీల రావాలని ఆయన అన్నారు. పెద్ద మొత్తంలో కూలీలు వచ్చే విధంగా చూసుకోవాలని చూసుకోవాలని సీనియర్ మేట్స్ కు,పంచాయతీ కార్యదర్శి సుధీర్, వరికోలు బాబు,రామచంద్రాపూర్ శోభ కు ఆదేశించారుపని జరుగుతున్న ప్రదేశంలో నీడ ఉండేటట్టుగా షెడ్డు, నెట్ వేయడం జరిగినది అని మరియు మంచినీటి సౌకర్యం కల్పించామన్నారు.

## టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



సిరివెళ్ల మండల యర్రగుంట్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ముక్కర నరసింహుడు అనారోగ్యంతో గత రాత్రి మృతి చెందగా విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ గారు అక్కడికి వెళ్లి పూల మాల వేసి నివాళు లర్పించారు..అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన ఆళ్లగడ్డ టిడిపి సీనియర్ నాయకుడు భార్గవ్ రామ్ తెలుపారు

## ఆర్ జి యం ఇంజనీరింగ్ కళాశాలలో "మహిళల సంరక్షణ మా బాధ్యత" అవగాహన సదస్సు.



నేటి సమాజంలో మహిళల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా పాణ్యం మండలంలోని ఆర్జీయం ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం "మహిళా సంరక్షణ మా బాధ్యత" అనే అంశంపై నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ ఎం. జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా లిజిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ లక్ష్యాన్ని ముందే నిర్దేశించుకోవాలని, జీవితంలో ఏదైనా సాధించాలంటే ఈ వయసులోనే బలమైన సంకల్పం ఉండాలి. అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదు. కష్టపడి విజయం సాధించినప్పుడే ఆ విజయానికి విలువ ఉంటుంది" అని స్ఫూర్తి నింపారు.మరియు మహిళలు జనసంచారం లేని ప్రాంతాలకు ఒంటరిగా వెళ్ళకపోవడం మంచిది కాదని సూచించారు. ఆపద సమయంలో మీకు తోడుగా ఉండేందుకు మీ సెల్ ఫోన్ లలో శక్తి యాప్ ను అందరూ డౌన్లోడ్ చేసుకొని నిక్షిప్తం చేసుకోవాలని,ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీస్ సహాయం కోసం 112 నెంబర్‌కు గాని కాల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చునన్నారు.సదస్సులో భాగంగా చేసిన ఒక 'టెస్టింగ్ కాల్' ద్వారా కేవలం 15 నిమిషాల్లోనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తమ స్పందన వేగాన్ని నిరూపించారని ఎస్పీ తెలిపారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం

ఉదయం న్యూస్ చాగలమర్రి




ఈ రోజు చాగలమర్రి మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో మండల వ్యవసాయాధికారి రంగ నేతాజీ గారి ఆధ్వర్యంలో యూరియా వాడకం గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ. ఓ రంగ నేతాజీ గారు మాట్లాడుతూ అధిక రసాయనిక ఎరువులు వాడకం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రస్తుత ఆధునిక వ్యవసాయ సాగు పరిస్థితుల్లో రసాయనిక ఎరువులు వాడకం చాలా అనివార్యం అయ్యింది. సాగు చేస్తున్న పంట రకాలు నీటి పారుదల మరియు ఎరువుల యాజమాన్యం ద్వారా దిగుబడి ఆధార పడుతుంది. కానీ కొన్ని చిన్న చిన్న సాగు చేసే విషయంలో లోపాల కారణం చేత ప్రకృతిలో భాగమైన నేల కలుషితమవుతుంది అదే విధంగా మనం తినే ఆహారం కూడా మందుల అవశేషాలతో కలుషితమవుతుంది. కనుక రైతులందరూ తప్పనిసరిగా "యూరియా బస్తాలను తగ్గిద్దాం... నానో యూరియా, సేంద్రియ వైపు అడుగులేద్దాం", 'అతిగా యూరియా చల్లకండి – నేలను విషంగా మార్చకండి" అనే నినాదాన్ని పాటిస్తూ సమతుల్య ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్య రక్షణ చర్యలు పాటిస్తూ పంటలు సాగు చేయాలని మన భవిష్యత్తు తరాలకు చౌడు బారిన నేలను కాకుండా సారవంతమైన భూములు అందించి తక్కువ పెట్టుబడితో మంచి నాణ్యమైన దిగుబడులు సాధించడం లక్ష్యంగా ముందడుగు వేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# రాఘవపురం జోరుగా మట్టి తొలకలు

**చెరువును తవ్వి నల్లమట్టి తరలింపు కన్నెత్తి చూడని రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు**

**కోరుకొండ మండలం. ఉదయం న్యూస్**



మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా రాఘవపురం చెరువు నల్ల మట్టి తరలిస్తున్నారు . జెసిపిలతో చెరువుని తవ్వి అక్రమంగా మట్టి తరలిస్తున్నారు. గత రెండు నెలలుగా అక్రమ మట్టి తరలింపులు జరుగుతున్నాయి. ఇంత అక్రమ మట్టి తరలించిపోతున్న ఇరిగేషన్ శాఖ రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం కోస మెరుపు. తూతూ మంత్రంగా పరిమిషన్ లు తీసుకొని అక్రమంగా ఇటుక బట్టీలకు మట్టి అమ్ముకుంటున్నారు. అక్రమంగా లక్షలు మట్టి అమ్ముకుంటున్న స్థానిక ప్రజాప్రతినిధులు గాని ప్రభుత్వ అధికారులు కానీ స్పందించకపోవడం గమనహారం. అక్రమ మట్టి తరలింపులు ఎనకాల బడా బాబులు హస్తం ఉన్నట్లు కూడా ప్రసారం జోరుగా సాగుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మట్టి మాఫియా రెచ్చిపోతుందని గుసగుసలు జోరుగా వినిపిస్తున్నాయి. చెరువును చూస్తే అక్రమార్కులు కన్నేసి రైతుల పేరు మీద తూత్ మంత్రంగా పర్మిషన్ తెచ్చుకొని అక్రమంగా మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న అధికార పార్టీ యంత్రాంగం మాట పక్కన పెడితే ప్రతిపక్షం కూడా నోరు ఎత్తకపోవడం పలు అనుమానాలు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధించిన శాఖ అధికారుల స్పందించి రాఘవపురం. చెరువు తవ్వి అక్రమంగా నల్ల మట్టి తరలిస్తున్న వారు పైన చర్యలు తీసుకుని అక్రమ మట్టి అడ్డుకట్టు వేయాలని పరువురు కోరుతున్నారు

# జ్యువెలరీ షాపుల యజమానులు, సిబ్బంది కచ్చితంగా భద్రతా పాటించాలి: పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సిద్దిపేట పట్టణంలోని జ్యువెలరీ షాపుల యజమానులు,వాటి వ్యాపార సంస్థల సిబ్బందితో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఒక ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, జ్యువెలరీ షాపుల్లో తీసుకోవాల్సిన ముందస్తు భద్రతా చర్యలపై సిపి పలు కీలక సూచనలు చేశారు.

ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ మెజర్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ యాక్ట్ 2013' పై అందరికీ అవగాహన కల్పించారు.ప్రతి వ్యాపార సంస్థ చట్టం ప్రకారం భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సిపి రష్మి పెరుమాళ్ చేసిన ముఖ్య సూచనలు:జ్యువెలరీ షాపుల ప్రధాన రహదారి,ఎంట్రన్స్ ప్రవేశ ద్వారం,ఎగ్జిట్ ద్వారం స్పష్టంగా కనిపించేలా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. ఈ కెమెరాల రికార్డింగ్ కనీసం 60 రోజుల బ్యాకప్ కలిగి ఉండాలి.డివిఆర్ భద్రత: సీసీ కెమెరాలకు సంబంధించిన డీవీఆర్ సెటప్ బయటి వ్యక్తులకు కనిపించేలా కాకుండా,అత్యంత సురక్షితమైన రహస్య ప్రదేశంలో ఉంచాలి.

ప్రతి జ్యువెలరీ షాప్ ముందు తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి.

ఈ సమావేశంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, ట్రైనీ ఐపిఎస్ అధికారి ఆయేషా ఫాతిమా,అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్,ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, సిద్దిపేట పట్టణ జ్యువెలరీ యాజమాన్యం, షాపుల యజమానులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బద్వేలులో కెమిస్టుల సమ్మె విజయవంతం

**తాహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన అసోసియేషన్ నాయకులు**



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

అఖిల భారత కెమిస్టుల సమాఖ్య పిలుపులో భాగంగా బద్వేలు పట్టణంలో గురువారం నిర్వహించిన కెమిస్టుల సమ్మె పూర్తిగా విజయవంతమైంది. ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆదేశాల మేరకు పట్టణంలోని మెడికల్ షాపులన్నింటినీ మూసివేసి నిరసన వ్యక్తం చేశారు.

?ఈ సందర్భంగా బద్వేలు మెడికల్ అండ్ కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సముద్రాల రాధాకృష్ణమూర్తి, గౌరవాధ్యక్షులు కె.వి. సుబ్బారావు, వేలూరి మురళీధర్ రెడ్డి, సెక్రటరీ దర్శి సుబ్బరాజా, ట్రెజరర్ మాలేపాటి సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి మరియు పలువురు మెడికల్ షాపుల యజమానుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.పోటీ శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు:ముందుగా సిద్ధవటం రోడ్డులోని అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి అసోసియేషన్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి ప్రధాన రహదారుల గుండా నినాదాలు చేస్తూ బద్వేలు తాహసిల్దార్ కార్యాలయం వరకు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయ అధికారులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు.ప్రధాన డిమాండ్లు ఇవే:ఆన్‌లైన్ ద్వారా మందుల అమ్మకాలను (ఇ-ఫార్మసీ) తక్షణమే నిలిపివేయాలి.నిబంధనలకు విరుద్ధంగా ఇస్తున్న అధిక డిస్కౌంట్లను అరికట్టాలి.ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతూ, నాసిరకం మందులు తయారు చేసే కంపెనీలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు కిషోర్ కుమార్, నిమ్మకాయల భీమారెడ్డి, పత్తి నరసింహ, వెంకటరత్నం, సముద్రాల మల్లికార్జున, రవి, పామూరి వెంకటేశ్వర్లు, రమణ యాదవ్, వాసవి మెడికల్స్ నవీన్, దాసో సతీష్, కానుగల రఘురామయ్య, సురేష్, కందుకూరి రమేష్, మరియు పలువురు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పట్టణంలోని మెడికల్ షాపుల యజమానులు, అసోసియేషన్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు

# వామ్మో...తగ్గేదే లే అంటున్న భానుడి ప్రతాపం

## పిడుగురాళ్లలో రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రత



**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 20 :**

ఏపీ రాష్ట్రంలో తీవ్రమైన ఎండలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. బుధవారం పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో రాష్ట్రంలోనే అత్యధికంగా 45.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కృష్ణా జిల్లా గూడూరులో 44.9, కంకిపాడులో 44.5 డిగ్రీల వేడి నమోదైనట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా 233 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రెండు రోజులు ఎండలు మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.

# సత్తెనపల్లిలో అగ్ని ప్రమాదం- అప్రమత్తమైన సిబ్బంది

**సత్తెనపల్లి, ఉదయం న్యూస్, మే 20,**




పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో బుధవారం విద్యుత్ కార్యాలయం సమీపంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా విద్యుత్ తీగల నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగి, సమీపంలోని కరెంట్ కాటేజ్ వైపు వేగంగా వ్యాపించాయి. ఈ ఘటనను గమనించిన విద్యుత్ శాఖ సిబ్బంది వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సకాలంలో స్పందించిన అధికారుల చర్యలతో ఎటువంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా పెద్ద ప్రమాదం తప్పింది. స్థానికులు విద్యుత్ శాఖ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది చురుకైన చర్యలను అభినందించారు.

# ముంపు ప్రాంతాల నుండి కలప తరలింపు

**అక్రమ కలపకు అడ్డుకట్టు వేయలేరా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఫారెస్ట్ శాఖ అధికారులు**

**దేవీపట్నం మండలం. ఉదయం న్యూస్**



మండలంలో అక్రమాలకు అడ్డుకట్టు వేయలేని పరిస్థితుల్లో ఫారెస్ట్ శాఖ అధికారులు ఉన్నారని తెలుస్తుంది. వివరాలు ప్రకారం పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపుకి గురైన ప్రాంతాల్లో మైదాన ప్రాంతానికి చెందినవారు మామిడి చెట్లు నరికి వాహనాల పైన కలప తరలిస్తున్నారు. గత వారం రోజులుగా ఈ కలప తరలింపులు జరుగుతున్న సంబంధితక అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం రాత్రి ఐచర్ వ్యాన్ తో ఏజెన్సీ ప్రాంతం ఉంది మైదాన ప్రాంతానికి తరలిస్తున్నారు మామిడి కలప ముంపు ప్రాంతాలు నుండి అనుమతులు లేనిప్పుడికి రెవెన్యూ అధికారులు కానీ పారెస్ట్ శాఖ అధికారులు కానీ పాటించుకోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. ఇప్పుడు కైన ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని పరువులు కోరుతున్నారు.

# కరీంనగర్ లోని జ్యువెలరీ షోరూంలు, హోటళ్లలో: సిపి గౌష్ ఆలం ఆకస్మిక తనిఖీలు?

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా బుధవారం కరీంనగర్ నగర పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో పోలీసులు పలు బంగారు ఆభరణాల షోరూంలు, లాడ్జీలు, బస చేసే హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ,ఏసీపీలు వెంకటస్వామి,

వేణుగోపాల్, వాసాల సతీష్, ఇన్స్పెక్టర్ రాంచందర్ రావుతో పాటు స్థానిక పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

?ఈ సందర్భంగా కమీషనర్ గౌష్ ఆలం హోటళ్లు, జ్యువెలరీ షోరూంల నిర్వాహకులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

?బంగారు ఆభరణాల షోరూంలలో కట్టుదిట్టమైన భద్రత. జ్యువెలరీ దుకాణాల్లో ఖచ్చితంగా అర్హతగల భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సిపి సూచించారు. షోరూంల ప్రవేశ ద్వారాల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ లోపలికి వచ్చే వారిని తనిఖీ చేయడానికి హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్లను ఖచ్చితంగా ఉపయోగించాలని ఆదేశించారు.

?ఎమర్జెన్సీ అలారమ్స్ ఏర్పాటు అత్యవసర సమయాల్లో అప్రమత్తం చేయడానికి దుకాణాల్లో పలు చోట్ల ఎమర్జెన్సీ అలారమ్స్ అమర్చాలని, వాటిని నొక్కిన వెంటనే పోలీసులకు సమాచారం అందేలా అధునాతన సాంకేతికతను అనుసంధానం చేసుకోవాలన్నారు.

?హోటళ్లు,లాడ్జీల నిర్వాహకులకు ఆదేశాలు: హోటళ్లలో రూమ్ లు అద్దెకు ఇచ్చే సమయంలో కస్టమర్ల నుంచి ఖచ్చితంగా ఆధార్ కార్డ్ లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులను సేకరించాలి. వాళ్ళు ఇచ్చే ఫోన్ నంబర్లను క్రాస్ చెక్ చేసి నిజమా కాదా అని సరిచూసుకోవడం చేసుకోవాలి. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలి.

?సీసీ కెమెరాల పర్యవేక్షణ: అన్ని వ్యాపార సముదాయాలు, హోటళ్లలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని, వాటి విజువల్స్ స్పష్టంగా ఉండేలా బ్యాకప్ సామర్థ్యం సరిగ్గా ఉండాలని స్పష్టం చేశారు.

?నగరంలో ప్రజల ఆస్తి, ప్రాణ రక్షణకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటారని, వ్యాపార సంస్థల నిర్వాహకులు పోలీసుల నిబంధనలకు లోబడి వ్యాపారాలు నిర్వహించి, నగర భద్రతలో భాగస్వాములు కావాలని సిపి గౌష్ ఆలం పిలుపునిచ్చారు. భద్రతా ప్రమాణాల్లో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# అదే నా చివరి కోరిక నా శవంపై కాషాయ జెండా కప్పాల్సిందే ఫాల్తుగాళ్ల చేసే ప్రచారాన్ని పట్టించుకోను



**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

బండి సంజయ్ మాట్లాడుతూ ఉరిశిక్ష వేసే ముందు మీ చివరి కోరిక ఏమిటని బీజేపీలో కమిట్ మెంట్ తో పనిచేసే ఏ కార్యకర్తను అడిగితే చెప్పేది ఒక్కటే నేను చచ్చిపోయాక నా శవంపై కాషాయ జెండా కప్పాలని అడుగుతారు.నాది అదే చివరి కోరిక కూడా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బండి సంజయ్ కొత్త పార్టీ పెడుతున్నారంటూ కొందరు ఫాల్తుగాళ్లు ప్రచారం చేస్తున్నారని, అట్లాంటి వాటికి స్పందించాల్సిన అవసరమే లేదని చెప్పారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేశారు. బండి సంజయ్ వస్తున్నారని సమాచారం అందుకున్న కార్యకర్తలు భారీ ఎత్తున పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. బీజేపీ జిందాబాద్, మోదీ జిందాబాద్, బండి సంజయ్ జిందాబాద్, రామచంద్రరావు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. సంజయ్ ఆప్ సంఘర్ష్ కరో హమ్ తుమ్హారే సాథ్ హై అంటూ నినదించారు. అనంతరం బండి సంజయ్ ను కలిసి సంఘీభావం ప్రకటిస్తూ పెద్ద ఎత్తున సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. దాదాపు 2 గంటలపాటు పార్టీ కార్యకర్తలతో గడిపిన బండి సంజయ్ అనంతరం బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బీజేపీ సీనియర్ నేతలు డాక్టర్ మనోహర్ రెడ్డి, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ తదితరులతో కలిసి మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు... ముఖ్యాంశాలు:మీరు కొత్త పార్టీ పెట్టబోతున్నారని కూడా వార్తలొస్తున్నాయి కదా,బండి సంజయ్ అంటే ఏమిటో మీకు తెలుసు.రాష్ట్ర ప్రజలకు తెలుసు.కార్యకర్తలందరికీ తెలుసు.ఫాల్తుగాళ్లు చేసే ప్రచారానికి స్పందించాల్సిన అవసరమే లేదు. బీజేపీ అంతర్గత శిక్షణా శిబిరాల్లో ఎంతో మంది కార్యకర్తలను తయారు చేసిన వ్యక్తులం మేం.ఎవరికైనా ఉరి తీయబోయే ముందు చివరి కోరిక అడుగుతారు.బీజేపీలో కమిట్ మెంట్ ఉన్న కార్యకర్తలను ఇదే విషయాన్ని అడిగితే చెప్పేది ఒక్కటే నేను చచ్చిపోయాక నా శవంపై కాషాయ జెండా కప్పాలని అడుగుతారు నాది అదే చివరి కోరిక కూడా,మిమ్ముల్ని కేబినెట్ నుండి బర్తరఫ్ చేయబోతున్నారని కొన్ని టీవీలు, డిజిటల్ మీడియాలో వార్తలొస్తున్నాయి కదా,తెలంగాణలో బీఆర్ఎస్ కు 17 ఎంపీ సీట్లున్నాయి కదా? ఆయన భాగస్వామ్యంతోనే కేంద్రంలోని ఎన్డీఏ నడుస్తోంది కదా,బహుశా నన్ను బర్త్ రఫ్ చేయాలనే నిర్ణయం కేసీఆర్, ఆయన కొడుకే తీసుకున్నట్లున్నారు.ఇంకా ఏమోం చేయబోతున్నారే వాళ్లనే అడగండి కేసీఆర్, కేటీఆర్ లను ఎద్దేవా చేస్తూ వేసిన సెటైర్..మిమ్ముల్ని త్వరలోనే అరెస్ట్ చేయబోతున్నారనే వార్తలు కూడా వస్తున్నాయి కదా?కేసీఆర్ కొడుకు విసిరే చిల్లర మెతుకులకు ఆశపడి ఒకట్రొండు ఛానళ్లు ఇట్లాంటి కథలను ప్రసారం చేస్తున్నాయి. అది చూసి కేసీఆర్ కొడుకు రాక్షసానందం పొందుతున్నడు.వాళ్ల ద్రుష్టితో చూస్తే నన్ను అరెస్ట్ చేయాల్సిందేమో. ఎందుకంటే,10 ఏళ్ల బీఆర్ఎస్ గడీల పాలనను బద్దలు కొట్టినం కదా? పదేళ్ల కేసీఆర్ కుటుంబ అవినీతి అరాచక పాలనను బొందపెట్టినం కదా, అధికారం పోయిందనే కోపం వాళ్లకుంటది కదా, అందుకే నన్ను అరెస్ట్ చేయించాలని చూస్తున్నరేమో.

# తంగళ్ళపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ తరలింపు

**వివరాలు వెల్లడించిన సిరిసిల్ల రూరల్ సి.ఐ నాగేశ్వరరావు**




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది ఉదయం న్యూస్**

మే 20 : తంగళ్ళ పల్లి మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహా స్వామి దేవాలయంలో దొంగతనానికి పాల్పడిన నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు రూరల్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు .ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ ...ఒంగోలు జిల్లా,పోర్సిపాడు మండలం మ్యాదరమెట్ల గ్రామానికి చెందిన చైతన్య మణికంఠ, తండ్రి ఆంజనేయులు,వయసు 21 సం..లు అనే వ్యక్తి ప్రస్తుతం వేములవాడలో,తేలుకుంట ఇంద్రనగర్ గ్రామం (అగ్రహారం) లో ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు.చైతన్య మణికంఠ కూలి పని వచ్చే డబ్బులు తన యొక్క జల్సాలకు సరిపోకపోవడంతో దొంగతనం చేసి డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. గతంలో కూడా బోయినపల్లి , జమ్మికుంట ఏరియాలలో దేవాలయాల్లో దొంగతనం చేసి పోలీసు వారికి దొరికి జైలు జీవితం కూడా గడిపాడు.అయినా కూడ చైతన్య మణికంఠ లో ఎలాంటి మార్పు రాకుండా మళ్ళీ దొంగతనం చేయాలని నిర్ణయనిచుకొని తన దగ్గరి బంధువులైన బోదాసు యాదగిరి, తండ్రి రాములు గ్రామం బస్వాపూర్ మండలం కొహెడ, కొమిరె శ్రీను ,తండ్రి వెంకటయ్య, గ్రామం బద్ది పడగ,మండలం నంగునూరు, వారితో కలిసి ఒక ముఠాగా ఏర్పడి దొంగతనం చేయాలని నిర్ణయించుకొని తేదీ:-21-01-2026 రోజున మధ్యాహ్నం సమయంలో ముగ్గురు ద్విచక్ర వాహనంపై తంగళ్ళపల్లి గ్రామానికి వచ్చి ఊరిలో ఏదైనా దొంగతనం చేయడానికి రెక్కీ చేయగా, గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం చూసి గుడిలో దొంగతనం చేయాలని ముగ్గురు నిర్ణయించుకుని,మరుసటి రోజున తెల్లవారుజామున ముగ్గురు గుడిపైకి వెళ్లి గుడి పక్కన ఉన్న యాగశాల యొక్క తలుపు తాళం బండరాయితో పగలగొట్టి అందులో ఉన్న పంచలోహ గరుడ వాహనాన్ని తీసుకొని బైకుపై వెళ్ళినారు.ఆలయ పూజారి తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా తంగళ్ళపల్లి ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా,తేదీ: 19-05-2026 రోజున మధ్యాహ్నం ఎస్ఐ ఉపేంద్ర చారి తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, చైతన్య మణికంఠ ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం సిద్దిపేటకు వెళ్తుండగా పాత నేరస్థుడు కావడంతో అనుమానం వచ్చి విచారించగా,తాను మరో ఇద్దరితో కలసి దొంగతనం చేసినట్టుగా ఒప్పుకున్నాడు. చైతన్య మణికంఠ ద్విచక్ర వాహనం సీజ్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని,పరారీలో ఉన్న మిగితా ఇద్దరు నిందుతులను త్వరలో పట్టుకుంటమని రిమాండ్ చేస్తామని సి.ఐ తెలిపారు.నిందుతున్ని పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్.ఐ ఉపేంద్ర చారి, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్ సంపత్, శ్రావణ్ లను సి.ఐ అభినందించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఎబోలాను అరికట్టే చర్యలు బలోపేతం

**ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే వారిపై ఆంక్షలు**
**వీసాలను తాత్కాలికంగా నిలిపివేసిన అమెరికా**




**వాషింగ్టన్, మే 19 :** ఎబోలా వ్యాప్తిని నివారించడానికి ముందుజాగ్రత్త చర్యలను బలోపేతం చేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. దీనిలో భాగంగా వ్యాధి వ్యాప్తి చెందిన ఆఫ్రికా ప్రాంతాల నుండి వచ్చే విమాన ప్రయాణికులను పరీక్షించడంతో పాటు, వీసాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో (డిఆర్‌సి) లో ప్రాణాంతకమైన ఎబోలా వ్యాప్తిని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఒ) అత్యవసర పరిస్థితిగా ప్రకటించిన నేపథ్యంలో, యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సిడిసి) ఈ నివారణ చర్యలను చేపట్టింది. విమానాశ్రయాలలో స్క్రీనింగ్‌తో పాటు, గత 21 రోజులలోపు ఉగాండా, డి ఆర్ సి, దక్షిణ సూడాన్‌లకు ప్రయాణించిన అమెరికా యేతర పాస్‌పోర్ట్ హోల్డర్లపై ప్రవేశ ఆంక్షలను అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఉగాండాలోని కంపాలాలో ఉన్న అమెరికా రాయబార కార్యాలయం అన్ని వీసా సేవలను తాత్కాలికంగా నిలిపి వేసి, ప్రభావితమైన దరఖాస్తుదారులకు సమాచారం అందించింది. డి ఆర్ సి లో ఉన్న ఒక అమెరికన్ సిబ్బందికి ఎబోలా వైరస్ సోకినట్లు డబ్ల్యుహెచ్ ఒ ప్రతినిధి సతీష్ పిళ్ళై ధృవీకరించారు. ఆ వ్యక్తికి పరీక్షల్లో పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో, చికిత్స నిమిత్తం జర్మనీకి తరలించేందుకు యత్నిస్తున్నామని అన్నారు. అలాగే అతనితో పరిచయం ఉన్న మరో ఆరుగురిని క్వారంటైన్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రజలకు తక్షణ ప్రమాదం తక్కువగానే ఉందని అంచనా వేస్తున్నామని, అయితే మారుతున్న పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తున్నట్లు సిడిసి తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ వ్యాధి వ్యాప్తిపై ఆందోళన వ్యక్తం చేస్తూనే, ప్రస్తుతానికి ఇది ఆఫ్రికాకే పరిమితమైందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఈ ఎబోలా సంక్షోభంపై ట్రంప్ ప్రభుత్వం స్పందిస్తున్న తీరుపై అంతర్జాతీయంగా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ ఒ) నుండి అధికారికంగా వైదొలగడం, గతంలో ఎబోలా నివారణలో కీలక పాత్ర పోషించిన 'యుఎస్ ఎఐడి' (యుఎస్ ఎఐడి) నిధులలో కోత విధించడం ప్రస్తుత నియంత్రణ ప్రయత్నాలపై ప్రతికూల ప్రభావం చూపిందనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం తీసుకుంటున్న ప్రయాణ నిషేధాలు కేవలం నాటకమేనని, ట్రంప్ ప్రభుత్వం ఈ విషయంలో చాలా వెనుకబడి వ్యవహరిస్తోందని జార్జ్‌టౌన్ యూనివర్శిటీ నిపుణులు మాథ్యూ కావనాగ్ విమర్శించారు. గతంలో ప్రభుత్వ ఏజెన్సీల సమన్వయం వల్ల వ్యాధిని వేగంగా అరికట్టగలిగారని, కానీ ఇప్పుడు వందలాది కేసులు నమోదై, తీవ్రంగా వ్యాపించిన తర్వాతే చర్యలు చేపట్టడం అమెరికా వ్యూహాత్మక వైఫల్యమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. తాము స్థానిక ఆరోగ్య సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని, తక్షణ ప్రతిస్పందన చర్యల కోసం 13 మిలియన్ డాలర్ల సహాయాన్ని సమీకరించినట్లు సిడిసి ప్రకటించింది.




## ఎబోలాపై అప్రమత్తమైన భారత్

**ప్రజలకు హెచ్చరిక చేసిన అధికారులు**

**న్యూఢిల్లీ, మే 19 :** ఆఫ్రికాలోని కాంగో, ఉగాండా సహా పలు దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా విజృంభిస్తోంది. ఈ ప్రాణాంతక వ్యాధి కారణంగా ఇప్పటికే 100 మంది మృతి చెందారు. 390 అనుమానిత కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. కాంగోలోని ఆరుగురు అమెరికన్లకు ఈ వ్యాధి సోకినట్లు పేర్కొన్నారు. వీరిని క్వారంటైన్ కోసం సురక్షిత ప్రదేశానికి తరలించేందుకు అమెరికా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఎబోలా వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఎబోలా వ్యాప్తిని జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) నిశితంగా గమనిస్తోందని, దేశంలోకి ఈ వ్యాధి ప్రవేశించ కుండా నిఘా పెట్టిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం దేశంలో ఎబోలా వ్యాప్తి లేనప్పటికీ అంతర్జాతీయ ప్రయాణాలు, ప్రపంచ అనుసంధానం కారణంగా భారత్ అంటువ్యాధుల ముప్పు పట్ల అప్రమత్తంగా ఉండాలని దిల్లీలోని ఎయిమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సంజయ్ రాయ్ హెచ్చరించారు. ప్రస్తుతం దేశానికి ఎబోలా ముప్పు తక్కువగానే ఉందని, ఈ వ్యాధి వ్యాప్తిపై ఆందోళన చెందాల్సి అవసరం లేదని ఆయన సూచించారు.

## ఆదానీపై అమెరికాలో కేసులు కొట్టివేత

**ఆధారాలు లేవని తేల్చిన న్యాయశాఖ**



**న్యూయార్క్, మే 19 :** అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీలపై ఉన్న కేసులను అమెరికా న్యాయ శాఖ పూర్తిగా కొట్టివే సింది. యూఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) సహా పలు ఏజెన్సీలు ఈ కేసులను కొట్టివేశాయి. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని, లంచాలు ఇచ్చినట్లుగా కూడా రుజువులు లేవని తేల్చింది. భారతదేశంలో ఒక సోలార్ పవర్ అమ్మకాల కాంట్రాక్టును గెలుచుకోవడానికి రూ. 2,000 కోట్లకు పైగా లంచాలు ఇచ్చారని, అలాగే పలు దశల్లో అమెరికన్ పెట్టుబడిదారుల నుంచి డబ్బు వసూలు చేశారని అదానీపై అమెరికాలో కేసులు నమోదయ్యాయి. అమెరికాలో ఇటువంటి ఆరోపణలను పూర్తిగా కొట్టివేయడం ఒక అసాధారణ చర్య అని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎస్ఈసీ దాఖలు చేసిన కేసును పరిష్కరించు కోవడానికి అదానీ 6 మిలియన్ డాలర్లు చెల్లించడానికి అంగీకరించినట్లు కోర్టు పత్రాలు చూపిస్తున్నాయి. సాగర్ అదానీ కూడా 12 మిలియన్ డాలర్లు చెల్లించడానికి అంగీకరించారు. తఎల్‌పీజీ దిగుమతులకు సంబంధించి ఇరాన్‌పై అమెరికా విధించిన ఆంక్షలను అదానీ గ్రూప్ ఉల్లంఘించిందని ఆరోపిస్తూ యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ యొక్క ఆఫీస్ ఆఫ్ ఫారిన్ అసెట్స్ కంట్రోల్ (ఓఎఫ్ఏసి) దాఖలు చేసిన కేసు కూడా పరిష్కరించబడింది. ఈ ఒప్పందం 275 మిలియన్ డాలర్లకు కుదిరింది. అదానీ గ్రీన్ ఎనర్జీ మరియు అమెరికాకు చెందిన అజూర్ కంపెనీ, తమ సౌర విద్యుత్‌ను కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈసీఐ) తో ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు ఎస్ఈసీఐ నుంచే విద్యుత్‌ను కొనుగోలు చేసేలా ప్రభావితం చేయడానికి గౌతమ్ అదానీ నేరుగా జోక్యం చేసుకున్నారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో అదానీ జరిపిన సమావేశంపై కూడా ఆరోపణలు ఉన్నాయి. నరేంద్ర మోడీకి అత్యంత సన్నిహితుడైన అదానీకి, ఎస్ఈసీ పంపిన సమన్లను జారీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరించింది.

## శాండియాగో ఇస్లామిక్ సెంటర్‌లో కాల్పులు

**ముగ్గురు మృతి.. పోలీసుల దర్యాప్తు**



**శాన్‌డియాగో, మే 19 :** అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన కలకలం రేపింది. శాన్ డియాగోలోని ఒక ఇస్లామిక్ సెంటర్‌లో జరిగిన కాల్పుల్లో ముగ్గురు మరణించారు. మసీదు, ఇస్లామిక్ పాఠశాల ఉన్న సముదాయంలో ఈ దాడి చోటుచేసుకుంది. జాతి విద్వేషం, మతపరమైన ద్వేషమే ఈ ఘటన వెనుక కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. దక్షిణ కాలిఫోర్నియాలో సోమవారం జరిగిన ఈ ఘటనలో దాడికి పాల్పడిన ఇద్దరు యువకులు కూడా తుపాకీ గాయాలతో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. వారు తమను తామే కాల్చుకున్నట్లు భావిస్తున్నామని శాన్ డియాగో పోలీస్ చీఫ్ స్కాట్ వాల్ వెల్లడించారు. ఇది ఇస్లామిక్ సెంటర్‌లో జరిగిన దాడి కావడంతో, జాతి వివక్షాపూరిత నేరంగా దర్యాప్తు చేస్తున్నాం అని ఆయన మీడియాకు తెలిపారు. దుండగుల వయస్సు 17, 19 సంవత్సరాల మధ్య ఉండొచ్చని అధికారులు పేర్కొన్నారు. మృతులలో ఒకరు ఇస్లామిక్ సెంటర్‌లో భద్రతా సిబ్బందిగా పనిచేస్తున్నారని, ఆయన సమయానికి స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని పోలీసులు తెలిపారు. మరణించిన ముగ్గురూ పెద్దవారేనని, పాఠశాలలో ఉన్న పిల్లలకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడించారు. ఇస్లామిక్ సెంటర్ ఇమామ్ తాహా హసన్ మాట్లాడు తూ, తమ కేంద్రం ముస్లింలతో పాటు ముస్లిమేతరులు కూడా ప్రార్థనలు, విద్య కోసం వచ్చే ప్రదేశమని చెప్పారు. ప్రార్థనా స్థలాలపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టాడ్ గ్లోరియా మాట్లాడుతూ, శాన్ డియాగోలో జాతి విద్వేషానికి స్థానం లేదని, ముస్లిం సమాజానికి పూర్తి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, ఇది అత్యంత భయంకరమైన ఘటన అని పేర్కొన్నారు. యూఎస్ కాంగ్రెస్ సభ్యురాలు సారా జాకబ్స్, కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ కూడా ఈ దాడిని తీవ్రంగా ఖండించాయి. స్థానిక పోలీసులతో పాటు ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బిఐ) కూడా దర్యాప్తులో పాల్గొంటుందని ఎఫ్‌బిఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో న్యూయార్క్ లోని ప్రధాన మసీదుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండ

- మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.262 కోట్లు విడుదల
- మన తీరంలో మనదే బోటు.. మనదే వేట
- పొరుగు రాష్ట్రాల మత్స్యకారులకు స్థానం లేదు
- సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ



**నెల్లూరు, మే 19:** మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం తుమ్మలపెంటలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ. 262 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. చరిత్రలో తొలిసారి రూ. 262 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. రూ. 3,256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. 'బోటూ మనదే.. వేటా మనదే' అని సీఎం అన్నారు. తీరం మనదే.. బోటు మనదే.. వేటా మనదే.. రాజీలేదు. ఎవరైనా వస్తే రానిచ్చే పరిస్థితి లేదు. భయపడేది లేదు. ఎవరి కోసమో మన జీవనోపాధి కోల్పోవడమేంటి? మన తీరంపై మనకే హక్కు లుంటాయన్నారు. పొరుగు రాష్ట్రాలు రావడానికి లేదు. బోటు చొరబడగానే కలెక్టర్‌కు మెసేజ్ వస్తుంది. మెసేజ్ రాగానే అప్రమత్తమవుతాం.. ఎవరినీ రానివ్వం అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మత్స్యకారులకు ఎల్లప్పుడూ ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. వేట నిషేధ సమయంలో రూ. 20 వేలు ఆర్థిక భరోసా ఇస్తున్నాం. చరిత్రలో తొలిసారిగా రూ. 260 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో వేశాం. గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ. 243 కోట్ల సాయం అందించాం. ఇవాళ 1,30,796 కుటుంబాలకు రూ. 262 కోట్ల ఆర్థిక సాయం అందించాం. 2014-19లో మత్స్యసంపద ఉత్పత్తి 19.18శాతం పెరిగింది. కానీ, వైకాపా హయాంలో నాలుగు రెట్లు పడిపోయింది. వ్యవసాయం, నిర్మాణ రంగం తర్వాత.. మత్స్య సంపదపైనే ఎక్కువ మంది ఆధారపడ్డారు. దేశంలో రొయ్యల ఉత్పత్తిలో 80శాతం ఏపీ నుంచే ప్రపంచానికి ఎగుమతి అవుతున్నాయి. సముద్రపు నీటితో సీవీడ్ కల్చర్ చేస్తే డబ్బులే.. డబ్బులు. మగవాళ్లు వేటకు వెళ్తే.. మహిళలు సీవీడ్ పండించాలి. మహిళలకు ఆదాయం పెంచే మార్గాలు సూచిస్తున్నా.. పాటించండి. మత్స్యకారుల జీవితాలు మెరుగుపడాలి. వారి జీవితాల్లో వెలుగు నింపే బాధ్యత ఈ ప్రభుత్వానిదని సీఎం అన్నారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఫిషింగ్ హార్బర్‌లో మత్స్యకారులకు ఇబ్బందులు ఉండవన్నారు. జువ్వలదిన్నె హార్బర్‌ను త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. 'జువ్వలదిన్నె హార్బర్ మీ సొంతం.. నకిలీ ప్రచారాలు నమ్మొద్దన్నారు. చేపలు తింటే డయాబెటిస్ రాదన్నారు. 'మీ చేపల ఉత్పత్తులకు మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేస్తా' అని అన్నారు. 200 మెకనైజ్డ్ బోట్ల మంజూరుతో పాటు రాయితీ ఇస్తామన్నారు. ఆక్వాను ఎక్కువ చేయాలని సీఎం పేర్కొన్నారు. వైసీపీ హయాంలో మత్స్యకారుల సాయాన్ని రూపాయి కూడా పెంచలేదని సీఎం విమర్శించారు. 2019-24 మధ్య జగన్ విధ్వంసకర పాలన చేశారని మండిపడ్డారు. 18 నెలల్లో తిరుపతి నుంచి బుల్లెట్ వాహనాలు తయారీ మొదలవనుందని తెలిపారు. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ మాట్లాడుతున్నట్లు వెల్లడించారు. టీడీపీ డీఎన్ఏలో బీసీలు ఉన్నారని.. మనది తిరుగులేని అనుబంధమని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. పరిశ్రమలు, అభివృద్ధిని గొడ్డలి పార్టీ ఓర్వలేకపోతోందన్నారు. సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్‌లో స్థానికులకే ఉద్యోగాలు అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, ఫరూఖ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ ప్రభుత్వం కుప్పకూలడం ఖాయం

**సొంత బలం లేకపోవడమే అతిపెద్ద బలహీనత**
**తమిళనాడు మాజీ సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు**



**చెన్నై, మే 19 :** ప్రముఖ సినీ నటుడు విజయ్ నేతృత్వంలో కొత్తగా ఏర్పడిన టీవీకే ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చని డీఎంకే అధినేత, మాజీ సీఎం ఎం.కె. స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయ్ ప్రభుత్వం పూర్తిస్థాయి మద్దతు లేక అస్థిరంగా ఉందని, ఎప్పుడైనా కూలిపోయే అవకాశం ఉన్నందున డీఎంకే శ్రేణులు ముందస్తు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. డీఎంకే కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత ప్రభుత్వం ఏక్షణమైనా కూలిపోవచ్చుఅని, డీఎంకే పార్టీ కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. సొంతంగా 107 సీట్లు సాధించిన టీవీకే మిత్రపక్షమైన కాంగ్రెస్ 5 సీట్లు, సీపీఐ 2, సీపీఎం 2, వీసీకే 2 సీట్లు సాధించిన డీఎంకే మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతు ఇస్తున్న తమ మిత్రపక్షాలైన వీసీకే, సీపీఐ, సీపీఎం, ఐయూఎంఎల్ మద్దతు నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నా, లేదా తమిళనాడు స్పీకర్ గానీ, కోర్టులు గానీ రెబెల్ ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలను చివరికి అనర్హులుగా ప్రకటించినా రాజకీయ అస్థిరత ఏర్పడవచ్చని పేర్కొన్నారు. గతంలో ఎన్నికల పరాజయాల నుండి డీఎంకే ఎలా పుంజుకుందో గుర్తు చేశారు. 2029 లోక్‌సభ ఎన్నికలతో పాటు మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ ఓటమి తాత్కాలికమైందని, తాము మళ్లీ విజయం సాధిస్తామని కార్యకర్తలకు భరోసానిచ్చారు. తమిళనాడులో సూర్యుడు (డీఎంకే గుర్తు) ఎప్పటికీ అస్తమించడు' అని స్టాలిన్ స్పష్టం చేశారు. ఓటమికి వ్యక్తిగత బాధ్యత తీసుకుంటానని, సోషల్ మీడియాలో పార్టీపై వచ్చే విమర్శలను తిప్పికొట్టాలన్నారు. ఈ విషయంలో టీవీకే చాలా ముందుందని పరోక్షంగా సూచించారు. ఒకప్పుడు మనం టీ దుకాణాల్లో మాట్లాడిన రాజకీయాలను ఇప్పుడు సోషల్ మీడియా వేదికలపై మాట్లాడాలని సూచించారు.



## టీడీపీకి అండగా మత్స్యకారులు

- అబద్ధాలు చెప్పం.. ప్రచారాలు చేసుకోం
- మంత్రి అచ్చెన్నాయుడు

**నెల్లూరు, మే 19 :** టీడీపీ స్థాపించిన నాటి నుంచి పార్టీకి, ఎన్టీఆర్, చంద్రబాబుకి ఎన్నెన్నో కష్టాలు వచ్చాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం ఇక్కడ మాట్లాడుతూ.. మత్స్యకారులు కుటుంబ సభ్యుల్లా పార్టీతో ఉన్నారని తెలిపారు. టీడీపీ అబద్ధాలు చెప్పదని... ప్రచారాలు చేసుకోదన్నారు. ప్రజలకు ఏమి కావాలో అదే చేస్తుందని స్పష్టం చేశారు. 2014 - 2019 రాష్ట్రానికి, మత్స్యకారులకి స్వర్ణయుగమన్నారు. 2019 ఎన్నికల్లో ఓ దుర్మార్గుడి మాయ మాటలు నమ్మామని.. కులాల్లో చిచ్చుపెట్టారని అన్నారు. చిన్న ఏమరుపాటుతో రాష్ట్రం 25 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లారని విమర్శించారు. ప్రపంచంలో ఏపీని అసహ్యించుకునేలా చేశారని మండిపడ్డారు. చంద్రబాబు మళ్లీ సీఎం అయ్యాక.. పరిశ్రమలు వస్తున్నాయని మంత్రి తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి ఎవరు చేశారో ఆలోచించాలన్నారు. వైసీపీ పేరు, ఆ నాయకుడి పేరు చెప్పనని... అవి చెబితే దరిద్రం చుట్టుకుంటుందంటూ వ్యాఖ్యానించారు. ఆ ఐదేళ్లలో ఏ సబ్సీడీలు ఇచ్చారో చెప్పాలని ఛాలెంజ్ విసిరారు. బీమా సొమ్ము, ఆయిల్ సబ్సీడీ డబ్బులు బకాయిలు పెట్టారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల మర బోట్ల ఆగడాలని పూర్తిగా అరికట్టామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## వైసిపి ఆందోళనలకు స్పందన ఏదీ?

- పార్టీ నేతలే ఎక్కడా పాల్గొనలేదు
- మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి

**నెల్లూరు, మే 19 :** పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైసీపీ నేతలు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలు పూర్తిగా విఫలమయ్యాయని టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఈ ఆందోళనల్లో మీ పార్టీ వాళ్లే పాల్గొన లేదనే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. సోమవారం మీరు చేపట్టిన ధర్నాలు చూసి.. మీ పార్టీ నేతలే నవ్వుకుంటున్నారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. మంగళవారం రాజధాని అమరావతిలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పెట్రోల్, డీజీల్ ధరలు జగన్ ప్రభుత్వ హయాంలోనే పెంచారని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు మీరే ఆందోళన చేయడం ఏమిటని వైసీపీ నేతలను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. మీ పార్టీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి పెంచిన ధరలపై మీరే ఆందోళన చేస్తారా? అంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. టీడీపీ ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు అవుతుందని పేర్కొన్నారు. ఈ సమయంలో పెట్రోల్, డీజిల్‌పై తాము నయాపైసా పెంచామా? అని వైసీపీ నేతలను సూటిగా ఆయన ప్రశ్నించారు. అసలు విషయాలు తెలుసుకోకుండా వైసీపీ నేతలు రో÷-డడెక్కి ఆందోళన చేయడం సిగ్గు చేటని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభివర్ణించారు. గతంలో మీ ప్రభుత్వం పెంచిన ధరలపై మీరే ఆందోళన చేయడాన్ని ప్రజలంతా గమనిస్తున్నారనే విషయాన్ని తెలుసుకోవాలంటూ వైసీపీ కేడర్‌కు ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. అసలు వైసీపీకి రాజకీయ పార్టీగా ఉండే అర్హత లేదని ఆయన కుండ బద్దలు కొట్టారు. వైసీపీ హయాంలో అరాచకాలకు అంతే లేకుండా పోయిందన్నారు. మీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ ధరలు పెంచడమే కాకుండా.. నకిలీ మద్యం ఇచ్చి వేలాది మంది ప్రజల ప్రాణాలు తీయలేదా? అంటూ వైసీపీ నేతలను నిలదీశారు. ఆ విషయాలు ఇంకా ప్రజలు మర్చిపోలేదనే విషయాన్ని తెలుసుకోవాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఎయిర్‌టెల్ నుంచి 'ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్' సేవలు

ప్రముఖ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ ఎయిర్‌టెల్ పోస్ట్‌పెయిడ్ యూజర్ల కోసం కొత్త సర్వీసులను ప్రారంభించింది. 'ప్రయారిటీ పోస్ట్ పెయిడ్' పేరుతో కొత్త తరహా సేవలను అందుబాటులోకి తెచ్చింది. దీని కింద అంతరాయం లేని, నమ్మకమైన కనెక్టివిటీ లభిస్తుందని ఎయిర్‌టెల్ ఓ ప్రకటనలో పేర్కొంది. 5జీ నెట్‌వర్క్ స్లైసింగ్‌లో భాగంగా ఎయిర్‌టెల్ ఈ సేవలను లాంచ్ చేసింది. ఈ విధమైన సేవలను ప్రారంభించిన తొలి కంపెనీగా నిలిచింది. అన్ని పోస్ట్‌పెయిడ్ ప్లాన్లకు ఎయిర్‌టెల్ ప్రయారిటీ సేవలు లభిస్తాయని ఎయిర్‌టెల్ తెలిపింది. ఇప్పటికే పోస్ట్‌పెయిడ్ వినియోగిస్తున్న యూజర్లకు ఆటోమేటిక్‌గా ఈ సేవలు లభిస్తాయని పేర్కొంది. ప్రీపెయిడ్ కస్టమర్లు లేదా ఇతర నెట్‌వర్క్ కస్టమర్లు ఎయిర్‌టెల్ ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్ సేవలు పొందాలంటే ఎయిర్‌టెల్ థ్యాంక్స్ యాప్ లేదా ఎయిర్‌టెల్ స్టోర్‌లను సందర్శించాలని సూచించింది. అప్‌డేట్ చేసిన 5జీ స్మార్ట్‌ఫోన్ కస్టమర్లకు ఈ సేవలు లభిస్తాయని ఎయిర్‌టెల్ తెలిపింది. అప్‌గ్రేడ్స్ ఏవైనా పెండింగ్ ఉంటే ఎయిర్‌టెల్ థ్యాంక్స్ యాప్‌లో సెట్టింగ్స్ విభాగంలో చెక్ చేసుకోవచ్చని యూజర్లకు సూచించింది. రూ.449 ప్లాన్‌ల నుంచి మొదలయ్యే పోస్ట్‌పెయిడ్ ప్లాన్లకు ఈ ప్రయారిటీ పోస్ట్‌పెయిడ్ 5జీ సేవలు లభిస్తాయి. ఆయా ప్లాన్లలో అపరిమిత కాల్స్, డేటాతో పాటు 3000 ఎస్సెమ్మెస్‌లు, ఫ్రాడ్ డిటెక్షన్, స్పామ్ అలర్ట్‌లు లభిస్తాయి. దీంతో పాటు ఎయిర్‌టెల్ ఫాస్ట్‌లేన్ టెక్నాలజీ ద్వారా ప్రయారిటీ సేవలు అందుతాయి. అంటే 5+ నెట్‌వర్క్ స్లైసింగ్‌ను ఉపయోగించి నెట్‌వర్క్ ట్రాఫిక్‌ను నిర్దిష్ట లేన్‌లుగా విభజిస్తారు. దీనివల్ల పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు ప్రత్యేకమైన, ప్రాధాన్యం కలిగిన బ్యాండ్‌విడ్త్ లభిస్తుంది. దీంతో నెట్‌వర్క్ రద్దీగా ఉన్న సమయాల్లోనూ టెలికాం సేవలు స్థిరంగా కొనసాగుతాయి. రద్దీ ప్రాంతాల్లో అదే నెట్‌వర్క్ వాడుతున్నవారు అంతరాయాలు ఎదుర్కొంటే.. ప్రయారిటీ ప్లాన్ యూజర్లకు ఇలాంటి అవాంతరాలు ఎదురుకావన్నమాట.











# విధ్వంసం సృష్టించిన వైభవ్

- రాజస్థాన్ ఘన విజయం
- లఖ్‌నవూ పరాజయం
- ప్లేఆఫ్స్ రేసులో రాజస్థాన్ ముందంజ

**జైపుర్ :** ప్లేఆఫ్స్ రేసులో రాజస్థాన్ రాయల్స్‌కు అత్యంత కీలక విజయం. వైభవ్ సూర్యవంశీ (93; 38 బంతుల్లో 7x4, 10x6) హీరోచిత ఇన్నింగ్స్‌తో మంగళవారం రాయల్స్ 7 వికెట్ల తేడాతో లఖ్‌నవూ సూపర్‌జెయింట్స్‌ను ఓడించింది. మిచెల్ మార్ష్ (96; 57 బంతుల్లో 11x4, 5x6), ఇంగ్లిస్ (60; 29 బంతుల్లో 7x4, 3x6)ల విధ్వంసంతో మొదట లఖ్‌నవూ 5 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. వైభవ్‌తో పాటు ధ్రువ్ జురెల్ (53 నాటౌట్; 38 బంతుల్లో 3x4, 3x6), యశస్వి జైస్వాల్ (43; 23 బంతుల్లో 8x4, 1x6) మెరవడంతో లక్ష్యాన్ని రాజస్థాన్ 19.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. పరాగ్ గాయంతో దూరం కావడంతో ఈ మ్యాచ్‌లో రాజస్థాన్‌కు జైస్వాల్ నాయకత్వం వహించాడు. రాజస్థాన్ ఛేదనలో ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఆటే హైలైట్. ఇన్నింగ్స్‌కు వెన్నెముకలా నిలిచిన అతడు.. కళ్లు చెదిరే స్ట్రోక్‌ప్లేతో ఆ జట్టు విజయంలో అత్యంత కీలక పాత్ర పోషించాడు. ఫోర్లు, సిక్స్‌లతోనే అతడు 88 పరుగులు చేయడం విశేషం. రాజస్థాన్‌కు చాలా ముఖ్యమైన ఈ మ్యాచ్‌లో వైభవ్ ఎప్పటిలాగే చెలరేగినా... సహనం కూడా పాటించాడు. ఛేదనలో మొదట్లో జైస్వాల్ చకచకా బౌండరీలు బాదేశాడు. వైభవ్ తాను ఎదుర్కొన్న తొలి పది బంతుల్లో అయిదు పరుగులే చేశాడు. కానీ క్రమంగా జోరందుకున్నాడు. మయాంక్ బౌలింగ్‌లో సిక్స్‌తో గేర్ మార్చిన అతడు.. జైస్వాల్ నిష్క్రమించినా, దూకుడు కొనసాగించాడు. ఆకాశ్ ఓవర్లో రెండు సిక్స్‌లు, మూడు ఫోర్లతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో 23 బంతుల్లోనే అర్ధశతకాన్ని అందుకున్నాడు. 10 ఓవర్లలో 121/1తో రాజస్థాన్ తిరుగులేని స్థితిలో నిలిచింది. ఏమాత్రం తగ్గని వైభవ్.. ప్రిన్స్ యాదవ్ ఓవర్లో వరుసగా రెండు సిక్స్‌లతో చెలరేగాడు. మరోవైపు నెమ్మదిగా మొదలెట్టిన జురెల్.. క్రమంగా జోరందుకున్నాడు. అతడు రెండు సిక్స్‌లు, ఫోర్.. వైభవ్ రెండు సిక్స్‌లు బాదడంతో 12వ ఓవర్లో మయాంక్ యాదవ్ ఏకంగా 29 పరుగులు సమర్పించుకున్నాడు. 12 ఓవర్లలో 166/1తో రాజస్థాన్ లక్ష్యం దిశగా దూసుకెళ్లింది.



ఆఖరి ఎనిమిది ఓవర్లలో కేవలం 55 పరుగులు చేయాల్సిన స్థితిలో ఆ జట్టు సమీకరణం తేలికై పోయింది. కానీ అలవోకగా సెంచరీ పూర్తి చేసేలా కనిపించిన వైభవ్.. ఓ భారీ షాట్‌కు యత్నించి ఔట య్యాడు. ఆ తర్వాత స్కోరు వేగం మందగించింది. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన లఖ్‌నవూ.. రాజస్థాన్‌పై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేసింది. అయితే జురెల్ ప్రశాంతంగా బ్యాటింగ్ చేశాడు. ఆఖరి రెండు ఓవర్లలో రాయల్స్‌కు 10 పరుగులు అవసరమయ్యాయి. జురెల్ ఎలాంటి నాటకీయతకు అవకాశం లేకుండా.. ఫెరీరా(16 నాటౌట్)తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు.





## కోహ్లి ఐపీఎల్ ఆదాయం రూ.230 కోట్లు!

**ముంబయి:** ఐపీఎల్ చరిత్రలో అత్యధిక మొత్తం ఆర్జించిన ఆటగాడిగా విరాట్ కోహ్లి (రూ.230) ఘనత సాధించాడు. ఫెనాటిక్ స్పోర్ట్స్, హురూన్ నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. కెరీర్ ఆరంభం నుంచి విరాట్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకే ఆడాడు. రోహిత్ శర్మ (ముంబయి ఇండియన్స్, రూ.227.2 కోట్లు), ధోని (చెన్నై సూపర్‌కింగ్స్ రూ.200 కోట్లు) ఆర్జనలో రెండు, మూడో స్థానాల్లో ఉన్నారు. 10 ఐపీఎల్ ఫ్రాంఛైజీల విలువ రూ.1.63 లక్షల కోట్లు అని.. షారుక్ ఖాన్ యజమానిగా ఉన్న కోల్‌కతా విలువ అన్నిటికంటే ఎక్కువగా రూ.19,200 కోట్లుగా ఉన్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. ముంబయి, చెన్నై చెరో రూ.18400 కోట్ల చొప్పున తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

## అఫ్గానిస్థాన్‌తో ఏకైక టెస్టు, వన్డే సిరీస్

### జట్లను ప్రకటించిన బీసీసీఐ

ఐపీఎల్ 2026 సందడి ముగిసిన కొన్ని రోజులకే టీమ్ఇండియా ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్లో బరిలోకి దిగనున్నారు. ఐపీఎల్ ఫైనల్ మే 31న జరగనుంది. తర్వాత జూన్ 6 నుంచి అఫ్గానిస్థాన్‌తో టీమ్ఇండియా ఒక టెస్టు మ్యాచ్, మూడు వన్డేలు ఆడనుంది. స్వదేశంలో జరగనున్న ఈ మ్యాచ్‌ల కోసం భారత సీనియర్ సెలక్షన్ కమిటీ జట్లను ఎంపిక చేసింది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జస్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చారు. వన్డే జట్టుకు రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్య ఎంపికయ్యారు. కానీ, వారిద్దరూ ఫిట్‌నెస్ నిరూపించుకోవాలి. మహ్మద్ షమి గురించి సెలక్షన్ కమిటీ చర్చించలేదని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ పేర్కొన్నాడు. హర్ష్ దూబె, గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్, మానవ్ సుతార్ తొలిసారిగా భారత జట్టులో చోటు దక్కించుకున్నారు. రవీంద్ర జడేజాకు విశ్రాంతి ఇవ్వగా.. అక్షర్ పటేల్, ఆకాశ్ దీప్‌లను ఎంపిక చేయలేదు. పంత్ టెస్టు జట్టులో చోటు నిలబెట్టుకున్నప్పటికీ.. వైస్ కెప్టెన్సీని కోల్పోయాడు. ఆ బాధ్యతలను కేఎల్ రాహుల్‌కు అప్పగించారు.



**అఫ్గాన్‌తో ఏకైక టెస్టు కోసం భారత జట్టు:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ (వైస్‌కెప్టెన్), సాయి సుదర్శన్, రిషభ్ పంత్, దేవ్‌దత్ పడిక్కల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, మానవ్ సుతార్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, ధ్రువ్ జురెల్, హర్ష్ దూబె.

**మూడు వన్డేల కోసం టీమ్ఇండియా:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్య, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్‌దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబె.

**మ్యాచ్‌ల షెడ్యూల్**

ఏకైక టెస్టు.. జూన్ 6-10 (చండీగఢ్, ముల్లాన్‌పుర్)
తొలి వన్డే.. జూన్ 14 (ధర్మశాల)
రెండో వన్డే.. జూన్ 17 (లఖ్‌నవూ)
మూడో వన్డే.. జూన్ 20 (చెన్నై)

## వాట్సప్‌లో ఇక ఈపీఎఫ్ఓ సేవలు

### త్వరలోనే యూపీఐ విత్‌డ్రా సదుపాయం

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ తన సేవలను సులభతరం చేయడంలో భాగంగా వాట్సప్‌ను వినియోగించుకోనుంది. ప్రావిడెంట్ ఫండ్ సంబంధిత సర్వీసుల కోసం త్వరలో వాట్సప్ సేవలను అందుబాటులోకి తేనుంది. దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో వాట్సప్‌ను వినియోగిస్తున్న నేపథ్యంలో ఈ యాప్ ద్వారా కోట్లాదిమంది చందాదారులను చేరుకోవడం సులభతరం అవుతుందన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. పీఎఫ్ బ్యాలెన్స్, చివరి ఐదు లావాదేవీలు, క్లెయిమ్ స్టేటస్ వంటి వివరాలు వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. గ్రీన్ టిక్ మార్క్ కలిగిన ఈపీఎఫ్ఓ వాట్సప్ నంబర్‌కు 'హలో' అని మెసేజ్ చేయడం ద్వారా ఈ సేవలు పొందొచ్చు. యూఏఎన్‌తో అనుసంధానం అయిన మొబైల్ నంబర్ ద్వారా ఈ సేవలు లభిస్తాయి. ఈపీఎఫ్ఓ నుంచి సందేశాలు సైతం స్థానిక భాషల్లో ఎప్పటికప్పుడు అందుకోవచ్చు. ఆటోమేటెడ్ సిస్టమ్స్ ద్వారా 24/7 వాట్సప్‌లో సేవలు లభిస్తాయని మంత్రి తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ఈ సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. యూపీఐ ద్వారా పీఎఫ్ నిల్వలను విత్‌డ్రా చేసుకునే సదుపాయం కూడా త్వరలోనే అందుబాటులోకి రానుందని కేంద్రమంత్రి తెలిపారు. యూపీఐ పేమెంట్ గేట్‌వే ద్వారా ఈపీఎఫ్ నిధులను ఉపసంహరణ ప్రక్రియను విజయవంతంగా పరీక్షించినట్లు చెప్పారు. ఈ లావాదేవీలు నిర్వహించేందుకు యూపీఐ పిన్ అవసరం అవుతుందని, అలా విత్‌డ్రా అయిన మొత్తం బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఆపై ఏటీఎం లేదా యూపీఐ ద్వారా నగదును తమ అవసరాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ సేవలు సజావుగా అందుబాటులోకి తెచ్చేందుకు సాఫ్ట్‌వేర్ లోపాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఈ సేవలు అందుబాటులోకి వస్తే ఏడు కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందన్నారు.



## నష్టాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు

### మరింత పతనమైన రూపాయి


**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ట్రేడైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా బ్యాంక్, ఫైనాన్షియల్, మెటల్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. మరోవైపు, రూపాయి విలువ పతనం కొనసాగుతోంది. ఇంట్రాడేలో 96.61 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకిన రూపాయి విలువ.. మార్కెట్ ముగిసే సమయానికి 96.52కు చేరింది. సెన్సెక్స్ ఉదయం 75,441.27 (క్రితం ముగింపు 75,315.04) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 75,746.27 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారుకుంది. చివరికి 114.19 పాయింట్ల నష్టంతో 75,200.85 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 31.95 పాయింట్ల నష్టంతో 23,618 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, సన్‌ఫార్మా షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, ఎటర్నల్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 110 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4540 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



## ఏఐతో ఉద్యోగ సంక్షోభం..

### ఆంథ్రోపిక్ సీఈఓ వ్యాఖ్యలు

వాషింగ్టన్: అమెరికాకు చెందిన ఏఐ కంపెనీ ఆంథ్రోపిక్ సీఈవో దారియో అమోడెయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరణ వల్ల భవిష్యత్‌లో తీవ్ర ఉద్యోగ సంక్షోభం పొంచి ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా అన్ని రంగాల్లో ఎంట్రీ లెవల్ వైట్‌కాలర్ ఉద్యోగాలను ఏఐ భర్తీ చేయబోతోందని పేర్కొన్నారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈమేరకు ఆయన మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఒక తెలివైన హైస్కూల్ పిల్లాడి స్థాయిలో ఉన్న ఏఐ సాంకేతికత.. ఇప్పుడు ఒక తెలివైన కాలేజీ స్టూడెంట్, అంతకుమించి వేగంగా దూసుకెళుతోందని దారియో అభిప్రాయపడ్డారు. డాక్యుమెంట్లను సమరైజ్ చేయడం, కొత్త ఐడియాలతో ముందుకురావడం, ఫైనాన్షియల్ రిపోర్టులు తయారుచేయడం వంటి పనులను ఏఐ సులువుగా చేసేస్తోందని పేర్కొన్నారు. దీనివల్ల ముఖ్యంగా ఫైనాన్స్, కన్సల్టింగ్, టెక్నాలజీ వంటి రంగాల్లో ఎంట్రీ లెవల్ ఉద్యోగాలు తీవ్ర ప్రభావితం అవుతాయని తెలిపారు. రాబోయే ఒకటి నుంచి ఐదేళ్ల లోపే ఏఐ ప్రభావం మార్కెట్‌లో స్పష్టంగా కనిపించవచ్చని దారియో అంచనా వేశారు. దీనివల్ల తీవ్రమైన ఉద్యోగ సంక్షోభం చవిచూడబోతున్నామని ఆందోళన వ్యక్తంచేశారు. చాలామంది ఏఐ సంస్థల సీఈవోలు, ఇతర కంపెనీల అధినేతలు ఈ విషయంపై వ్యక్తిగతంగా ఆందోళన చెందుతున్నారని చెప్పారు. సాధారణ ప్రజలకు, ప్రభుత్వాలకు ఈ సమస్య తీవ్రత ఇంకా పూర్తిగా అర్థం కావడం లేదన్నారు. ఉద్యోగాలకు ముప్పు పొంచిఉందన్న ఆందోళనలు ఉన్నప్పుడు.. ఏఐ అభివృద్ధిని ఆపొచ్చన్న సందేహాలు చాలామందికి తలెత్తొచ్చు. దానిపైనా దారియో వివరణ ఇచ్చారు. అమెరికా, చైనా కంపెనీల మధ్య ప్రస్తుతం తీవ్రమైన పోటీ నెలకొందని, ఈ కారణంగానే ఏఐ అభివృద్ధిని ఇప్పుడు ఆపడం సాధ్యం కాదని దారియో స్పష్టంచేశారు. ఒకవేళ అమెరికన్ కంపెనీలు ఏఐ అభివృద్ధిని ఆపితే.. చైనా మమ్మల్ని అధిగమిస్తుందన్నారు. ఉద్యోగ ముప్పు నుంచి బయటపడాలంటే ఏఐ టూల్స్ ఉపయోగించడంలో నైపుణ్యాలను పెంచుకోవాలని ఉద్యోగులకు సూచించారు. ఆర్థిక అసమానతలను తగ్గించడానికి, కార్మికులను ఆదుకోవడానికి భవిష్యత్‌లో ఏఐ కంపెనీలపై ప్రభుత్వాలు ప్రత్యేక పన్నులు విధించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని దారియో అభిప్రాయపడ్డారు.




# నేడు ఎన్టీఆర్ బర్త్‌డే

**అర్థరాత్రికి డ్రాగన్ గ్లింప్స్ విడుదల**

యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం నుంచి ఎట్టకేలకు ఒక భారీ అప్‌డేట్ వచ్చేసింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ పుట్టినరోజు మే 20 పురస్కరించుకుని, మేకర్స్ అభిమానుల కోసం ఒక అద్భుతమైన సర్ప్రైజ్ ప్లాన్ చేశారు. ఈ రోజు అర్థరాత్రి సరిగ్గా 11:52 గంటలకి ఈ చిత్రం యొక్క ఫస్ట్ గ్లింప్స్ డిజిటల్ ఎ÷-లాట్‌ఫార్మ్‌తో పాటు, ఎంపిక చేసిన థియేటర్లలో భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో గట్టి టాక్ వినిపిస్తోంది. సెన్సార్ బోర్డ్ వెబ్‌సైట్‌లో కూడా 'గ్లింప్స్ ఆఫ్ డ్రాగన్' పేరుతో సర్టిఫికేట్ పొందినట్లు సమాచారం రావడంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ రాత్రి గ్లింప్స్ ద్వారా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. సాధారణంగా వచ్చే టీజర్లు లేదా గ్లింప్స్‌లు ఒకటి లేదా రెండు నిమిషాలు మాత్రమే ఉంటాయి. కానీ, ప్రశాంత్ నీల్ ఈసారి భిన్నంగా ఏకంగా 4 నిమిషాల 35 సెకన్ల రన్ టైమ్‌తో ఈ గ్లింప్స్‌ను కట్ చేసినట్లు తెలుస్తోంది. సినిమా యొక్క కథా నేపథ్యాన్ని, ఆ ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయడం కోసమే ఇంత సుదీర్ఘమైన విజువల్స్‌ను ప్లాన్ చేశారట. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ హై బ్జడెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాలకు ఊపిరి పోసిన రవి బస్రూర్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ క్రేజీ పాన్-ఇండియా విజువల్ వండర్ జూన్ 11, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.





## కాక్‌టెయిల్-2 విభిన్నమైన మూవీ

హీరోయిన్ రష్మిక మందన్నా వైవిధ్యమైన పాత్రలో ప్రేక్షకుల్ని అలరిస్తూ మెప్పిస్తుంటుంది కథానాయిక రష్మిక. ప్రస్తుతం ఆమె 'కాక్‌టెయిల్ 2' సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. హిందీ హీరో షాహిద్ కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. హోమి అడజానియా దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను ఈ నెల 29న విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ఈవెంట్‌ను నిర్వహించింది చిత్రబృందం. రష్మిక మాట్లాడుతూ.. 'కాక్‌టెయిల్ 2' చాలా భిన్నమైన చిత్రం. మీ ఊహకు కూడా అందదు. ముఖ్యంగా ఈ సినిమాలో కృతి అద్భుతంగా నటించింది. మాకు, షాహిద్‌కు మధ్య కెమిస్ట్రీ మరో స్థాయిలో ఉంటుంది. ఈ భిన్నమైన ప్రేమకథను అందరూ ఎంజాయ్ చేస్తారు. ఇప్పటి వరకూ మీరు చూసింది చాలా తక్కువ. ముందు ముందు మంచి సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి. వాటిని చూడడం కోసం నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అని చెప్పుకొచ్చింది. మడాక్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం జూన్ 19న థియేటర్లలోకి రాబోతుంది.

# 23న భోపాల్‌లో పెద్ది సందడి




రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ నగరాల్లో దీని స్పెషల్ ఈవెంట్‌ను నిర్వహించాలని టీమ్ భావిస్తోంది. తాజాగా ముంబయిలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగిన విషయం తెలిసిందే. దీని తర్వాత మే 23న మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఏఆర్ రెహమాన్‌తో లైవ్ కాన్సర్ట్‌ను నిర్వహించనున్నారు. భారీ స్థాయిలో జరగనున్న ఈ ఈవెంట్ కోసం టీమ్ పనులు ప్రారంభించింది. తాజాగా భోపాల్‌లోని బీహెచ్‌ఈఎల్ గ్రౌండ్స్‌లో పూజా కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇప్పటికే 'పెద్ది'నుంచి వచ్చిన రెండు పాటలు సూపర్ హిట్‌గా నిలిచి కోట్లలో వ్యూస్‌ను సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు స్పెషల్ సాంగ్ రానుండడంతో అందరిలో ఆసక్తి నెలకొంది. 'పెద్ది'లో స్పెషల్ సాంగ్ హైలైట్‌గా నిలుస్తుందని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో బుచ్చిబాబు తెలిపారు. ఆ పాట ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ బ్లాస్ట్ అని పేర్కొన్నారు. ఇక తాజాగా విడుదలైన 'పెద్ది' ట్రైలర్ అన్ని భాషల్లో కలిపి 63 మిలియన్ల వ్యూస్ వచ్చినట్లు టీమ్ తెలిపింది. అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ అది ట్రెండింగ్‌లో ఉందని పేర్కొంది. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటిస్తోన్న ఈ సినిమాలో శివరాజ్ కుమార్, జగపతి బాబు కీలకపాత్రల్లో కనిపించనున్నారు.

# కమల్ హాసన్ పొదుపు మంత్రం

## ఎకానమీ సీట్లో హైదరాబాద్‌కు రాక

విశ్వనాయకుడు కమల్‌హాసన్ తీసుకున్న ఓ నిర్ణయంతో ఆయన ఎంత గొప్ప నటుడో, ఆయన వ్యక్తిత్వం ఎంత గొప్పదో చెబుతూ వైజయంతీ మూవీస్ సంస్థ ఓ ట్వీట్ చేసింది. ఇటీవల కాలంలో సినిమా షూటింగ్ బడ్జెట్ కన్నా నటీనటులకు కల్పించే సౌకర్యాలు ఖర్చే ఎక్కువ అవుతోంది. మేకర్స్ అనవసరపు ఆర్భాటాల తగ్గించుకోవాలంటూ కమల్ హాసన్ ఇటీవల ఓ ప్రకటన జారీ చేశారు. అంతేకాదు దానిని ఆచరణ రూపంలోనూ చూపించారు. ఈ నేపథ్యంలో ఆయన 'కల్కి' సీక్వెల్ షూటింగ్‌కు ఎకానమీ ఫ్లైట్‌లో హైదరాబాద్‌కు వచ్చారు. దీనిని ఉదహరిస్తూ వైజయంతి మూవీస్ సంస్థ ఆయనను అభినందించింది.ప్రస్తుతం సినిమా పరిశ్రమ నిర్మాణపరంగా ఎంతో కష్టాలను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో కమల్‌హాసన్ ప్రైవేట్ చార్టర్ విమానాలు, విలాసవంతమైన ప్రయాణాలను పక్కనపెట్టి, ఎకానమీ ఫ్లైట్‌లో నేరుగా షూటింగ్ సెట్‌కు వస్తున్నారు. ఆ నిర్ణయం ఆయన ఎంతటి దిగ్గజమో తెలియజేస్తోంది. చిత్ర పరిశ్రమలో అద్భుతాలు జరగడానికి ఇది మొదటి అడుగు అనుకోవచ్చు' అని ట్వీట్‌లో వైజయంతి మూవీస్ సంస్థ పేర్కొంది. ప్రభాస్ హీరోగా నాగ అశ్విన్ దర్శకత్వం వహించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి కొనసాగింపుగా కల్కి పార్ట్ 2 రూపొందుతున్న సంగతి తెలిసిందే! ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఇందులో కమల్ సుప్రీం యాస్కిన్‌గా నటిస్తున్నారు. ఈ మధ్యన కమల్, అమితాబ్‌పై కీలక సన్నివేశాలను తెరకెక్కించారు. తాజా షెడ్యూల్ కోసం కమల్ హైదరాబాద్ వచ్చారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోను వైజయంతీ సంస్థ ట్వీట్ చేసింది.







## బాలల చిత్రంగా సమ్మర్ హాలిడేస్

మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై 'సమ్మర్ హాలిడేస్' అనే బాలల చిత్రం రాబోతోంది. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసే అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీ ఫేమ్ బేబి ఖుషి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఖుషి పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి బర్త్ డే పోస్టర్ రిలీజ్ చేశారు. ఖుషి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కూతురి పాత్రలో నటించి అందరిని ఆకట్టుకుంది. ఇందులో ఆ చిన్నారి కీలక పాత్రతో మెప్పించనుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

## కురుప్పు వసూళ్ల సునామి

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, త్రిష జంటగా ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన మైథలాజికల్ యాక్షన్ డ్రామా 'కరుప్పు' బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట కొనసాగిస్తోంది. ఈ చిత్రం కేవలం 4 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సంచలనం సృష్టించింది. వారాంతంలోనే కాకుండా వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా థియేటర్లలో భారీ వసూళ్లను సాధించింది. అడ్వాన్స్ బుకింగ్స్ కూడా ట్రెండీగా, చాలా స్టాం÷-రగ్‌గా ఉన్నాయి. ఈ జోరు చూస్తుంటే సూర్య సినీ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'కరుప్పు' నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. పాత రికార్డులను తిరగరాస్తూ దూసుకుపోతున్న ఈ చిత్రం త్వరలోనే రూ.200 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.